**జర్నలిస్టులు కావలెను**

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.



APTEL /25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

గుంటూరు

సంపుటి : 02 సంచిక : 236 మంగళవారం 05- 05 - 2026 పేజిలు : 4 వెల. 2/-



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# ఈ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి



**ఇంటర్నెట్ డెస్క్:** పశ్చిమబెంగాల్‌లో బీజేపీకి విజయం ఖరారైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారు. రాష్ట్ర బీజేపీ కార్యకర్తలను అభినందించారు. వారి కఠోర శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. ఈ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని చెప్పారు. మంచి పాలన అందించాలన్న బీజేపీ అభిమతమే అంతిమంగా పైచేయి సాధించిందని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. పశ్చిమ బెంగాల్ ప్రజలు బీజేపీకి అద్భుతమైన విజయాన్ని అందించారని ప్రధాని మోదీ అన్నారు. ఈ విజయం కోసం రాష్ట్రంలో పార్టీకి చెందిన కొన్ని తరాల కార్యకర్తలు నిరంతరం శ్రమించారని ప్రశంసించారు. కొన్నేళ్ల పాటు క్లిష్ట పరిస్థితుల్లో పోరాడారని అన్నారు. కార్యకర్తలే పార్టీ శక్తి అని కొనియాడారు. ప్రతి ఒక్క కార్యకర్తకూ తాను సెల్యూట్ చేస్తున్నానని అన్నారు.

బీజేపీకి మర్చిపోలేని విజయం అందించినందుకు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ తాను శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని కూడా ప్రధాని మోదీ చెప్పారు. రాష్ట్ర ప్రజల ఆశలను, కలలను సాకారం చేసేందుకు బీజేపీ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలకూ అవకాశాలు, గౌరవం దక్కేలా పాలన అందిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.

## బెంగాల్‌లో మమత నేతృత్వంలోని టీఎంసీ పతనానికి కారణాలు!

**కోల్‌కతా, మే 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమ బెంగాల్ చరిత్రను తిరగరాసి, 15 ఏళ్ల తర్వాత మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (ను అధికారం నుంచి తొలగించడానికి భారతీయ జనతా పార్టీ సర్వసన్నద్ధమైంది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా వంటి అగ్ర నాయకుల ఎన్నికల ప్రచారాన్ని ముందుండి నడిపించిన ఈ కాషాయ పార్టీ, అత్యధిక కాలం వామపక్ష రాజకీయాల ఆధిపత్యం కొనసాగిన రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయ నుంది. అయితే, ఈ ఎన్నికల్లో చారిత్రక ఓటమిపై ఆ రాష్ట్ర ప్రజలు ఎన్నో కారణాలు చెబుతున్నారు. ముఖ్యంగా అత్యాచారం-హత్య' కేసు విషయంలో వ్యవహరించిన తీరునే ఓటమికి కీలకం చేస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి మమతా బెనర్జీ పార్టీకి వ్యతిరేకంగా మహిళలను, యువతను ఏకం చేయడంలో బీజేపీ కీలక పాత్ర పోషించింది. అంతేకాకుండా, బాధితురాలి తల్లి రత్న దేబ్‌నాథ్‌ను పానిహతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా బరిలోకి దింపడం కూడా కి ఏమాత్రం కలిసిరాలేదు. దీనికి తోడు, పనితీరులో వైఫల్యం, గూండాయిజం, కింది స్థాయి కార్యకర్తలు బలవంతంగా వసూలు చేసే 'కట్-మనీ'



(అక్రమ వసూళ్లు) వంటి కారణాల వల్ల మహిళలు, యువత ముఖ్యంగా (వయస్సు సుమారు 46 నుంచి 61 ఏళ్లవాళ్లు) తరం వాళ్లు పట్ల తీవ్ర అసంతృప్తితో రగిలిపోయారని కూడా చెబుతున్నారు. నాయకుడు పార్థ ఛటర్జీకి అత్యంత సన్నిహితుడైన ఒక వ్యక్తి నివాసం నుంచి కోట్లాది రూపాయల నగదు పట్టుబడటం కూడా బెనర్జీ ప్రతిష్ఠను దెబ్బతీసింది.

---

## అస్సాం, పశ్చిమ బెంగాల్ ఎన్నికలు.. ఎన్డీఏకు మంత్రి లోకేశ్ అభినందనలు..



**అమరావతి, మే 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అస్సాం, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఎన్నికల్లో ఎన్డీఏకు లభించిన విజయాన్ని స్వాగతిస్తూ లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టి ఎన్డీఏకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో వచ్చిన ఎన్నికల ఫలితాలు అభివృద్ధి, స్థిరత్వం, నిర్ణయాత్మక నాయకత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు

2లో

## ఆ అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల్లోనూ బీజేపీదే హవా!




**ఇంటర్నెట్ డెస్క్:** దేశంలో ఐదు రాష్ట్రాలకు సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఒక్కొక్కటిగా తేలుతున్నాయి. అయితే ఇదే సమయంలో ఆయా రాష్ట్రాల్లో జరిగిన 7 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలూ వెలువడ్డాయి. ఈ ఏడాది జనవరిలో విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్‌తో సహా ఆయా సిట్టింగ్ ఎమ్మెల్యేలు మృతిచెందడం వల్ల ఈ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. మహారాష్ట్రలో రాహురి, బారామతి; కర్ణాటకలో బాగల్‌కోట్, దావణగెరె సౌత్; గుజరాత్‌లో ఉమ్రత్, నాగాలాండ్‌లో కోరిడాండ్, త్రిపురలో ధర్మనగర్‌లో ఈ ఉప ఎన్నికలు జరిగాయి.

2లో



## పినరయి విజయన్ గెలుపు.. తగ్గిన ఆధిక్యం

**తిరువనంతపురం:మే 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కేరళంలో పినరయి విజయన్ సారథ్యంలోని ఎల్‌డీఎఫ్ ఓటమిని చవిచూసినప్పటికీ ధర్మాదం నియోజకవర్గం నుంచి ఆయన గెలుపొందారు. ఈ నియోజకవర్గం నుంచి ఆయన పోటీ చేయడం ఇది మూడోసారి. అయితే గత రెండు పర్యాయాల్లో ఆయన సాధించిన ఆధిక్యం కంటే ఈసారి తగ్గింది. 19,247 ఓట్ల ఆధిక్యంతో ఈసారి ఆయన గెలుపొందారు. రెండు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న పినరయి విజయన్ ఈసారి కూడా తన నియోజకవర్గాన్ని నిలబెట్టుకున్నారు. ఆయనకు 85,614 ఓట్లు పోలయ్యాయి. తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి వీపీ అబ్దుల్ రషీద్‌పై 19,247 ఓట్ల ఆధిక్యం సాధించారు. ఇదే నియోజకవర్గం నుంచి 2016లో 36,000 ఓట్ల ఆధిక్యంతో, 2021లో 50,000 పైచిలుకు ఆధిక్యంతో విజయన్ గెలిచారు. ఈసారి ఆధిక్యం తగ్గడంతో పాటు తొలి రౌండ్లలో రషీద్ ఆధిక్యంలో కొనసాగుతూ వచ్చారు. అయితే ఆ తర్వాత విజయన్ పుంజుకుంటూ ఎట్టకేలకు గెలుపును కైవసం చేసుకున్నారు. అయితే గెలుపు మార్జిన్ గమినిస్తే గత పదేళ్లలో ఇంత తక్కువ ఆధిక్యంతో ఆయన గెలవడం ఇదే మొదటిసారి.

---

## ఎన్డీఏకు శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..



2లో

## మోదీ దార్శనికతపై ప్రజల విశ్వాసం పెరుగుతోంది: సీఎం చంద్రబాబు

**అమరావతి, మే 04 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో ఎన్డీఏ అభ్యర్థులు ముందంజలో కొనసాగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మరోసారి ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వానికి మద్దతు తెలుపుతున్నారని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల

2లో




గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# అస్సాం, పశ్చిమ బెంగాల్ ఎన్నికలు.. ఎన్డీఏకు మంత్రి లోకేశ్ అభినందనలు..

అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరుకుంటున్నారని మంత్రి లోకేశ్ అభిప్రాయపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం వేగం, విస్తృత స్థాయి, పారదర్శకతతో కూడిన అభివృద్ధి వైపు సాగుతోందని వెల్లడించారు. ఈ ఎన్నికల ఫలితాలు ఆ దిశగా ప్రజల మద్దతును మరింత బలపరిచాయని చెప్పారు. అభివృద్ధి, అవకాశాలు, సమగ్ర ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగుతున్న భారతదేశానికి బలమైన మద్దతుగా ఈ తీర్పు నిలిచిందని మంత్రి లోకేశ్ అన్నారు. మరోవైపు తమిళనాడు ఎన్నికల్లో విజయం వైపు దూసుకెళు న్న టీవీకే పార్టీ అధినేత విజయ్‌కు కూడా మంత్రి లోకేశ్ అభినందనలు తెలిపారు. 'తమిళనాడులో అద్భుతమైన తొలి ఎన్నికల విజయం సాధించిన విజయ్‌కు అభినందనలు. ఈ ఫలితం రాష్ట్ర ఓటర్ల మారుతున్న ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, దాని రాజకీయ ముఖచిత్రానికి ఒక కొత్త కోణాన్ని అందిస్తోంది. ఆయన ప్రజా జీవితంలోకి అడుగుపెడుతూ బాధ్యత, నిబద్ధతతో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అంటూ పోస్టు పెట్టారు.

## ఆ అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల్లోనూ బీజేపీదే హవా!

తాజాగా వీటి ఫలితాలు కూడా వచ్చేశాయి. ఈ ఏడింట్లో నాలుగు స్థానాల్లో భారతీయ జనతా పార్టీ జయకేతనం ఎగురవేయగా.. మరో మూడింట్లో కాంగ్రెస్ గెలుపొందింది.మహారాష్ట్రలో ఉన్న బారామతి అసెంబ్లీ స్థానం.. రాజకీయ పలుబడి ఉన్న పవార్ కుటుంబానికి కంచుకోట. సిట్టింగ్ ఎమ్మెల్యే అజిత్ పవార్ జనవరి 28న జరిగిన విమాన ప్రమాదంలో మరణించడంతో ఆ స్థానంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఆయన భార్య, కాంగ్రెస్ అభ్యర్థి సునేత్ర అజిత్ పవార్ ఆ స్థానం నుంచి పోటీ చేశారు. 2,18,034 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. మరో స్థానం రాహురిలో కాంగ్రెస్ అభ్యర్థి గోవింద్ మొకాతెపై 1,12,587 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి అక్షయ్ శివాజీరావ్ ఘన విజయం సాధించారు.ఇక.. కర్ణాటకలోని బాగల్‌కోట్‌లో కాంగ్రెస్ నేత ఉమేశ్ హుళ్లప్ప మేటి 22,332 ఓట్ల తేడాతో బీజేపీపై గెలుపొందారు. బీజేపీ తరపున చరన్‌మితత్ వీరభద్రయ్య(వీరన్న) పోటీ చేశారు. కర్ణాటకలోని దావణగెరె సౌత్‌లోనూ కాంగ్రెస్ విజయ దుందుభి మోగించింది. బీజేపీ అభ్యర్థి శ్రీనివాస టి.దాసకరియప్పపై 5,708 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి సమర్థ్ మల్లికార్జున విజయం సాధించారు.గుజరాత్‌లోని ఉమ్రత్‌లో బీజేపీ అభ్యర్థి హర్షత్‌భాయ్ గోవింద్‌భాయ్ పర్మార్ 30,743 ఓట్ల తేడాతో కాంగ్రెస్ నేత భృగురాజ్ సింగ్ చౌహాన్‌పై ఘన విజయం సాధించారు. హర్షద్ పర్మార్‌కు 85,500 ఓట్లు రాగా, భృగురాజ్‌కు 54,757 ఓట్లు వచ్చాయి. ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే గోవింద్ పర్మార్ మృతిచెందిన కారణంగా ఈ ఉప ఎన్నిక జరిగిన విషయం తెలిసిందే. అక్కడ గోవింద్ కుమారుడు, హర్షత్ భాయ్ విజయం సాధించడం విశేషం.నాగాలాండ్‌లోని కోరిడాండ్‌లో బీజేపీ అభ్యర్థి దావోచియర్ ఐ.ఇమ్‌చన్, ఇండిపెండెంట్ అభ్యర్థి తోషికాబా మధ్య గట్టి పోటీ నెలకొంది. ఇందులో ఇండిపెండెంట్ అభ్యర్థి తోషికాబాపై 3,123 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి దావోచియర్ గెలుపొందారు.త్రిపురలోని ధర్మనగర్‌లో సీపీఐ(మార్క్సిస్ట్) అభ్యర్థి అమితాబ్ దత్తపై 18,290 ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి జహర్ చక్రబరోటి విజయం సాధించారు.

# 88 తాళ్లూరులో ప్రజల వద్దకు ప్రవీణ్





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ కోసూరు మండలంలోని 88 తాళ్లూరు గ్రామంలో సోమవారం 76వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా వందరోజుల కార్యక్రమాన్ని చేపట్టానని ఎమ్మెల్యే అన్నారు .ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిని గురించి వివరించారు. పరిష్కరించడానికి వీలున్న సమస్యలను అక్కడకక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నల్లజాల సదాశివరావు, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి వేగుంట రాణి, రాష్ట్ర టిఎన్‌ఎస్‌ఎఫ్ ఉపాధ్యక్షులు రాయపాటి అమృతా రావు, ఇంకా ముఖ్య నాయకులు అధికారులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్డీఏకు శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

అమరావతి: తమిళనాడు, కేరళం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రజలు ఈసారి మార్పును బలంగా కోరుకున్నారని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆ మార్పును తమ తీర్పు ద్వారా స్పష్టంగా తెలియజేశారని పేర్కొన్నారు. అస్సాం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో తమ ప్రాభవాన్ని నిలబెట్టుకున్న ఎన్డీఏకు ఈ సందర్భంగా పవన్ శుభాకాంక్షలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ ప్రజల నమ్మకాన్ని పొందేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొన్ని సంవత్సరాలుగా కృషి చేశారని, ఇప్పుడు దానికి ఫలితం దక్కిందన్నారు.కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకత్వంలో పశ్చిమ బెంగాల్ ఉంటే డబుల్ ఇంజిన్ సర్కార్‌తో సురక్షితంగా ఉంటామన్న విశ్వాసంతోనే ఆ రాష్ట్ర ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని పవన్ అన్నారు. ఈ భారీ విజయానికి భాగస్వాములైన మోదీ, అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, బీజేపీ పశ్చిమ బెంగాల్ నేత సువేందు అధికారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అస్సాం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి మరోమారు విజయాన్ని సాధించిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మకు, పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమికి విజయాన్ని మళ్లీ అందించిన ఎన్.ఆర్.కాంగ్రెస్ నేత, ముఖ్యమంత్రి రంగసామికీ పవన్ అభినందనలు తెలిపారు.

తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ వైపే ప్రజలు మొగ్గు చూపారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే మంచి విజయాన్ని సాధించిన విజయ్‌ను మనసారా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో అన్నాడీఎంకే- బీజేపీ కూటమి పోరాటం బలంగా సాగిందని, అదే విధంగా కేరళంలోనూ మెజారిటీ ఓటర్లు మార్పునే కోరుకున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలోని యూడీఎఫ్ నాయకత్వానికి కూడా డిప్యూటీ సీఎం అభినందనలు తెలిపారు. ఈ ఎన్నికల పోరాటంలో విజయం సాధించిన అందరికీ పవన్ కల్యాణ్ పేరుపేరున శుభాభినందనలు తెలియజేశారు.

# వధూవరులను దీవించిన ఎమ్మెల్యే తెనాలి





**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** ఫిరంగిపురం మండలం యర్రగుంట్లపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ నాలి అప్పారావు కుమారుడు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్

# విద్యార్థుల విజయోత్సవం బహుమతులతో ప్రోత్సాహం.

**జై భీమ్ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు.**



**క్రైమ్ కౌంటర్ నరసరావుపేట. (ప్రతినిధి.జీ.ఎం.కే. గాంధీ.)**-మండలం లోని రావిపాడు గ్రామ వెంగళరెడ్డి నగర్ లోని విద్యార్థులు 2025-26 పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉన్నత మార్కులు సాధించి అత్యంత ప్రతిభ కనపరచిన సందర్భంగా 14 మంది విద్యార్థిని, విద్యార్థులకు జై భీమ్ సేవాసంఘం వారి ఆధ్వర్యంలో బహుమతులను అందచేశారు. గిద్దలూరు నీటి పారుదల శాఖ డి.ఈ. చాట్రగడ్డ రామారావు, కాలనీ పెద్దలు కురవడి చిన్న,కురవడి ఫ్రాన్సిస్ సంయుక్తంగా విద్యార్థులను అభినందించి ప్రథమ, ద్వితీయ,తృతీయ, కన్సోలేషన్ బహుమతులుగా విద్యార్థులకు అందచేసారు.కన్సోలేషన్ బహుమతులు పొందిన విద్యార్థిని విద్యార్థులు ఇంకా కష్టపడి చదివి ప్రథమ బహుమతులు సాధించి తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. గ్రామంలోని ఎవరైనా విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు తాము ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపి వారిని ప్రోత్సహించారు. అలాగే విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జై భీమ్ సంఘం వారిని అభినందించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కొణేదెన. రమేష్, ప్రధాన కార్యదర్శి జ్యోతి. అమృత రావు, కోశాధికారి కారుమంచి. వెంకట నరసయ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మోదీ దార్శనికతపై ప్రజల విశ్వాసం పెరుగుతోంది: సీఎం చంద్రబాబు

ట్రెండ్‌ను పరిశీలిస్తే ఎన్డీఏ అభ్యర్థుల ప్రదర్శన స్పష్టంగా కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. ప్రజల్లో మోదీపై విశ్వాసం తగ్గలేదని, మరింతగా పెరిగిందని అభిప్రాయపడ్డారు. దేశ అభివృద్ధి దిశగా కేంద్రప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు తమ ఓటు ద్వారా మద్దతు ఇస్తున్నారని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం పోస్టు పెట్టారు

**వికసిత భారత్' లక్ష్యానికి మద్దతు..**

2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే 'వికసిత భారత్' లక్ష్యానికి ప్రజలు మద్దతు తెలుపుతున్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ దిశగా కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని తెలిపారు.

**'సబ్ కా సాథ్' నినాదం అమలు..**

'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' అనే నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే విధంగా అమలవుతోందని సీఎం కొనియాడారు. అభివృద్ధి ఫలాలు ప్రతివర్గానికీ అందేలా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ ఎన్నికల ఫలితాలు ఎన్డీఏ కూటమిని మరింత ఐక్యంగా, బలంగా మారుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధి కోసం కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు.

**ప్రజల ఆకాంక్షల ప్రతిబింబం..**

ప్రస్తుత ఫలితాలు మోదీ నాయకత్వంపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని, 'వికసిత భారత్' దార్శనికతకు ఇది బలమైన మద్దతని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 'సబ్ కా సాథ్' స్ఫూర్తితో దూసుకెళ్తున్న ఎన్డీఏ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ మరింత బలోపేతం అవుతుందని ఉద్ఘాటించారు.

# 16 కాలవ కొత్త కల్వర్టు నిర్మాణం రైతులకు ఎంతో ఉపయోగం.!!





**పెద్దవడుగూరు, మే 04 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్** మండలంలోని లచ్చింపల్లి వెళ్లే రహదారిలో కల్వర్టు చిన్నగా ఉండి వెళ్లడానికి ఇబ్బంది పడుతుండేవారు. ఇది గమనించిన రాజన్న ఎమ్మెల్యేకి విషయం తెలిపి సొంత నిధులతో కల్వర్టును పెద్దగా చేసి నిర్మించడం జరుగుతుంది.లేక రహదారి గుంతల మయమై రైతులు వెళ్లడానికి చాలా ఇబ్బంది పడేవారు. రైతులకు ఉపయోగపడే కల్వర్టు నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చుకుని రాజన్న పనులు పూర్తి చేయడం జరిగుతోంది. రాజన్న వెంటనే కల్వర్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తున్నారు. ఈ కల్వర్టు నిర్మాణం పూర్తయితే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని రాజన్న తెలిపారు. అలాగే పెద్దవడుగూరు నుంచి చిన్నవడుగూరు వరకు వెళ్లే రహదారిలో చాలా గుంతలు పడడంతో ఆ రోడ్డు మీద ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులు గమనించి గుంతలు ఉన్నచోట ప్యాచ్ వర్క్ చేయించడం జరిగింది. తాడపత్రి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి సహకారంతో ఈ పనులన్నీ చేయడం జరుగుతుందని రాజన్న తెలిపారు...

# ఎడ్లూరి హేమలతను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రవీణ్




**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ :** ఇటీవల చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా అమరావతి హాస్పటల్ సందర్శించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అక్కడున్న గర్భిణీ స్త్రీలందరును ఆప్యాయతగా ప్రేమగా పలకరించి పెదకూరపాడు నియోజకవర్గ సెల్ ఎస్సీ నాయకులు ఎడ్లూరి దానియేలు కోడలు ఎడ్లూరి హేమలతను అమ్మ నీ డెలివరీకి కంపల్సరి వస్తానని మాట ఇచ్చారు ఇచ్చిన మాట తప్పకుండా డెలివరీ అయిన తర్వాత నిన్న రాత్రి ఆమెను ఆప్యాయంగా పలకరించి మాట నిలుపుకున్నారు . ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆమెను వైద్యులు జాగ్రత్తగా పరీక్షించారు అంతేకాకుండా అందరు గర్భిణీ స్త్రీలకు ఇక్కడే ప్రసవాలు జరుగుతాయని అత్యాధునిక పరికరాలు మంచి వైద్యులు అందుబాటులో ఉన్నారని ఎమ్మెల్యే చెప్పారు. పసివాడిని ఎత్తుకొని ముద్దాడారు .

## సాధన చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణి.



క్రైమ్ కౌంటర్: నరసరావుపేట (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ.)–పల్నాడు జిల్లా పద్మశ్రీ డాక్టర్ నటకిరిటి రాజేంద్రప్రసాద్ అభిమాన సంఘం మరియు సాధన చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల రిబ్బన్ కత్తెరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ కార్యాలయానికి వచ్చే అర్జీ దారులకు వేసవి కాలం కావడం వలన దాహార్తితో వస్తుంటారని వారికి ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమని ట్రస్ట్ నిర్వాహులను అభినందించారు. సాధన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పిడతల రమాదేవి మాట్లాడుతూ నట కిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్ అభిమాన సంఘం వారి ఆదేశాల మేరకు సాధన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కలెక్టర్ చేతుల మీదగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, కార్యాలయానికి వచ్చే అర్జీ దారులకు ప్రతి సోమవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.కార్యక్రమంకు సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘన సత్కారం



వేటపాలెం మే 4 (క్రైమ్ కౌంటర్): **వేటపాలెం మండలం బండ్ల బాపయ్య** హిందూ జూనియర్ కళాశాల హైస్కూల్ విభాగం ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘన సత్కారం నిర్వహించారు. ఇటీవల విడుదలైన ఫలితాలలో షేక్ ముజాజ్ ముబీన్ 566/600 మార్కులు సాధించి స్కూల్ స్థాయిలో ద్వితీయ స్థానం పొందిన సందర్భంగా కళాశాల యాజమాన్యం ఆమెను సన్మానించింది.ఈ సందర్భంగా కళాశాల మేనేజ్మెంట్ మాట్లాడుతూ, కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలలో కూడా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఇలాంటి విజయాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థిని షేక్ ముజాజ్ ముబీన్ తండ్రి షేక్ జిలాని మాట్లాడుతూ, తన కుమార్తె మంచి మార్కులు సాధించడంలో పాఠశాల ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ, క్రమశిక్షణతో బోధన అందించడమే కాకుండా, వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ చల్లా వాసుదేవరావు, ఉపాధ్యక్షులు కోడూరి ఏకాంబరేశ్వర బాబు, సంయుక్త కార్యదర్శి బండ్ల రవీంద్రనాథ్, కళాశాల ప్రిన్సిపల్ ఎం. గంగాధరరావు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## బచ్చులవారిపాలెంలో హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన

వేటపాలెం మే 4 (క్రైమ్ కౌంటర్): బాపట్ల జిల్లా వేటపాలెం మండలం బచ్చులవారిపాలెం గ్రామంలో నిర్మించబోయే హెల్త్ సెంటర్‌కు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య శంకుస్థాపన చేశారు. ప్రజారోగ్య అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ఈ కేంద్ర నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ హెల్త్ సెంటర్ నిర్మాణంతో బచ్చులవారిపాలెం, రామకృష్ణాపురం గ్రామాల ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు మరింత చేరువ కానున్నాయని పేర్కొన్నారు. మహిళలు, పిల్లలకు వైద్య సదుపాయాలు, నిరంతర ఆరోగ్య పరీక్షలు, పోషకాహార అవగాహన కార్యక్రమాలు వంటి సేవలు ఈ కేంద్రం ద్వారా అందుబాటులోకి రానున్నాయని చెప్పారు.ప్రజల ఆరోగ్య భద్రతను పెంపొందించడంలో ఈ హెల్త్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## గుప్త నిధులు వేటగాళ్ల అరెస్ట్.??

పెద్దవడుగూరు మే 04 క్రైమ్ కౌంటర్ న్యూస్ రాము రిపోర్టర్ మండలములోని దిమ్మగుడి గ్రామ పొలమునకు సంబంధించిన ఆవుల ఓబుళప్ప కు సంబందించిన పొలంలో గల చౌడమ్మ గుడి వద్ద ఆదివారం రాత్రి అనగా 03 వ తేదీన రాత్రి సుమారు 11 గంటల సమయంలో కొంతమంది వ్యక్తులు ఒక జెసిబి మరియు గుప్తనిధులను తవ్వుటకు ఉపయోగించే ఒక మిషను మరియు పూజా సామాగ్రితో పాటు చౌడమ్మ గుడి వద్ద త్రవ్వకాలు జరుపుటకు ప్రయత్నించినారు. సదరు వ్యక్తులను దిమ్మగుడి గ్రామమునకు చెందిన ధనఆంజనేయులు, మడ్డిపల్లి గుర్రప్ప, రావులుడికి గ్రామానికి చెందిన పసుపుల జయరామిరెడ్డి, భీమునిపల్లి గ్రామానికి చెందిన బాబయ్య మరియు వెంకట రామిరెడ్డి లుగా గుర్తించినారు. సదరు వ్యక్తులు గ్రామస్తుల రాకని చూసి, అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయినారు అనీ, అంతట సదరు జరిగిన ఘటనపై ఫిర్యాది ఓబులప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెద్దవడుగూరు ఎస్సై ఆంజనేయులు కేసు నమోదు చేసుకున్నారు. సదరు కేసులోని ముద్దాయిలను ఈరోజు సాయంత్రం అరెస్టు చేసి వారి వద్ద నుండీ ఒక జెసిబి, ఒక మిషన్, పూజా పరికరములు స్వాదీనము చేసుకున్నామని తెలిపారు.

## బి బి హెచ్ డిగ్రీ కళాశాలలో యన్ సి సి శిక్షణ శిబిరం ప్రారంభం-ప్రిన్సిపల్ జి ఆదిలక్ష్మి



వేటపాలెం మే 4 (క్రైమ్ కౌంటర్): బాపట్ల జిల్లా వేటపాలెంలోని బి.బి.హెచ్ డిగ్రీ కళాశాలలో మే 4 నుండి 25 వరకు 23(ఎ) బటాలియన్ యన్ సి సి ఆధ్వర్యంలో శిక్షణ శిబిరం నిర్వహించబడుతోంది. చీరాల యన్ సి సి యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిబిరంలో సుమారు 700 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. భవిష్యత్తులో ఆర్మీ ,పారామెలటరీ, పోలీసు లాంటి వాటికి కావలసిన శిక్షణ ఇచ్చేలా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులపైన అవగాహన తరగతులు నిర్వహిస్తామని అంటూ కళాశాల ప్రిన్సిపాల్ జి. ఆదిలక్ష్మి ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## విద్యార్థుల విజయం నియోజకవర్గానికి గర్వకారణం ఎమ్మెల్యే ప్రవీణ్





క్రైం కౌంటర్ కోటేశ్వరరావు కోసూరు న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గానికి గర్వకారణం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌క్రోసూరు మండలం 88తాళ్లూరులో ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన మండలంలోని విద్యార్థులను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు అందజేశారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి, వారి పిల్లల విజయానికి కారణమైన కృషిని ప్రశంసించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం ఎంతో గర్వకారణమని అన్నారు. కష్టపడి చదివితే ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత లక్ష్యాలను పెట్టుకుని ముందుకు సాగాలని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.అలాగే విద్యార్థుల విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులను అభినందిస్తూ, వారి సేవలను కొనియాడారు. మంత్రి లోకేష్ గారి కృషితో ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి విద్యార్థికి మెరుగైన అవకాశాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తిరుపతిని వరద ముంచెత్తకుండా..!

మే 04 క్రైమ్ కౌంటర్ న్యూస్): తిరుపతిలో ఎస్‌డబ్ల్యూడీ (వర్షపు నీటి కాలువలు) అవసరం ఉన్నప్పటికీ కార్పొరేషన్‌లో నిధుల కొరత పట్టి పీడిస్తోంది. యూసీఎఫ్ కింద లక్ష కోట్ల నిధులు కేంద్రం వద్ద ఉన్నాయి. ప్రతిపాదనలు అందిన వెంటనే 25శాతం ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే మిగిలిన 75 శాతం వాటా సమీకరించుకోవడంలోనే సమస్య. తిరుపతి కార్పొరేషన్‌లో వైసీపీ ప్రభుత్వం దిగిపోతూ జీరో బ్యాలెన్స్ చేసి పోయింది. అనేక ప్రాజెక్టులు మధ్యలోనే ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో ఏదైనా భారీ ప్రాజెక్టు పూర్తి చేయాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులపైనే ఆధారపడే పరిస్థితి నెలకొంది.

87 కిలోమీటర్ల నిర్మాణం ప్రస్తుతం కేవలం 40 శాతం వరకు మాత్రమే ఉన్న ఎస్‌డబ్ల్యూడీ కవరేజ్‌ను వంద శాతం తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఎస్‌డబ్ల్యూడీని తొలి ప్రాధాన్యంగా అధిక జనసాంద్రత గల ప్రాంతాలను, పేదలు, దళిత వాడలను తీసుకున్నారు. నగరంలో ఈప్రాంతాలు 31.25 కిలోమీటర్లు ఉండగా ఇక్కడ నిర్మాణం కోసం రూ.5083.40 లక్షల ఖర్చుతో ప్రణాళికలు వేశారు. అదేవిధంగా రెండో ప్రాధాన్యంగా 35.24 కిలోమీటర్ల కీలక ప్రాంతాలకోసం రూ.3349 లక్షలను, 20.13 కిలోమీటర్ల నగర సరిహద్దు ప్రాంతాలు, కొత్తగా చేరిన ప్రాంతాల కోసం రూ.2918 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం 86.62 కిలోమీటర్లకుగాను రూ.113.51 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్నారు.ప్రతిపాదనలిలా (కిలోమీటర్లలో)

వర్షపు నీటి కాలువల పొడవు : 820.20ప్రస్తుతం ఉన్నఎస్‌డబ్ల్యూడీ నెట్‌వర్క్ :



730జరుగుతున్న పనులు: 3.50లోటు దూరం: 86.62ఐదారు నెలల్లో పట్టాలెక్కుతుందిమంత్రి నారాయణ ఆదేశాల మేరకు ఎస్‌డబ్ల్యూడీ రూ.113.51కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశాం. కేంద్ర ప్రభుత్వం 25శాతం వాటా ఇవ్వనుంది. మిగిలిన వాటాను లోన్ల ద్వారానో, జనరల్ ఫండ్ నుంచో సమీకరించుకోవాలి. అంతా అనుకున్నట్టు జరిగితే ఐదారు నెలల్లో ప్రాజెక్టు పట్టాలెక్కుతుంది. ఇది పూర్తయితే తిరుపతిలో వరద నీటి ముంపు నుంచి విముక్తి కలుగుతుంది.

## తీవ్ర విషాదం.. పిడుగుపాటుకు బాలిక మృతి..



మే 04 క్రైమ్ కౌంటర్ న్యూస్): అల్లూరి సీతారామరాజు జిల్లా: డుంబ్రిగుడ మండలంలో తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. భారీ వర్షాల కారణంగా పిడుగుపాటుకు గురై బాలిక మృతిచెందింది. ఖంద్రూం పంచాయతీ సింధేరిగూడలో ఈరోజు (సోమవారం) మధ్యాహ్నం మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం మొదలవ్వడానికి ముందే గ్రామానికి సమీపంలోని కొండకు కొంకోడి కూర సేకరించేందుకు సొంగుల దివ్య (13) వెళ్లింది.తన అక్క, మరో ముగ్గురు స్నేహితురాళ్లతో కలిసి కొండపైకి వెళ్లింది. కొంకోడి కూర సేకరణ అనంతరం తిరుగు ప్రయాణంలో గ్రామానికి వస్తుండగా పిడుగులతో కూడిన భారీ వర్షం కురిసింది. అదే సమయంలో పిడుగుపాటుకు గురై దివ్య ప్రాణాలు కోల్పోయింది. దీంతో చిన్నారిని కొండ పైనుంచి స్నేహితులు మోసుకొచ్చారు. ఈ ఘటన బాధిత కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మరోవైపు సింధేరిగూడలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# దేశాయిపేటలో అగ్నిప్రమాదం...
## 35 ఎకరాల గడ్డి వాములు దగ్ధం



**వేటపాలెం మే 4 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ పరిధిలోని అనుమల్లి పేటలో సోమవారం అగ్నిప్రమాదం సంభవించి సుమారు 35 ఎకరాల గడ్డి వాములు దగ్ధమయ్యాయి. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు అంటించినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అగ్నిప్రమాదంతో రైతులకు భారీ నష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఘటన స్థలాన్ని సందర్శించి బాధిత రైతులను పరామర్శించారు. నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తరఫున తక్షణ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై విచారణ జరిపి నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని మద్దులూరి మాలకొండయ్య అన్నారు

# వేసవి రద్దీకి విస్తృత ఏర్పాట్లు



**మే 04 క్రైమ్ కౌంటర్ న్యూస్):** వేసవి సెలవుల రద్దీని దృష్టిలో పెట్టుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఎండ నుంచి ఉపశమనం కల్పించేలా బాటగంగమ్మ ఆలయ సర్కిల్ నుంచి గోగర్భం డ్యాం సర్కిల్ మీదుగా ఔటర్ రింగురోడ్డు వరకు చలువ పందిళ్లు, వైకుంఠం క్యూ కాంప్లెక్స్2, మ్యూజియం ప్రాంగణం, నారాయణగిరి ఉ ద్యానవనాల్లో షెల్టర్లు ఏర్పాటు చేశారు. క్యూలైన్లు, శ్రీవారి ఆలయ పరిసర ప్రాంతాలు, మాడవీధులలో కూల్ పెయింట్ వేశారు. చాలా ప్రదేశాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించారు. మరోవైపు మొబైల్ వాటర్ క్యాన్లతో శ్రీవారి సేవకులు ఎప్పటికప్పుడు భక్తుల వద్దకే వెళ్లి నీరు అందజేస్తున్నారు. అలాగే పారిశుధ్యంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు. సాధారణ రోజుల్లో 3.50 లక్షల లడ్డూలను భక్తులకు అందుబాటులో ఉంచగా, రద్దీని దృష్టిలో పెట్టుకుని అదనంగా మరో 3.50 లక్షలను బఫర్‌స్టాక్‌గా అందుబాటులో ఉంచారు.

## ఏపీ గ్రామీణ మహిళలకు త్రోబాల్ శిక్షణ

**మే 04 క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశంలోనే అతి పెద్ద గ్రామీణ క్రీడా మహోత్సవం ఈశా గ్రామోత్సవం-2026 కోసం ముందస్తుగా ఏపీ, తెలంగాణలో 14 ఏళ్లు, అంతకంటే పైబడిన గ్రామీణ మహిళల కోసం ఉచిత త్రోబాల్ శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఈశా ఫౌండేషన్ సంస్థ ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొనే వారికి నిపుణుల మార్గదర్శకత్వంలో శిక్షణ, ఆసక్తికరమైన కార్యకలాపాలు, ప్రతిరోజూ అల్పాహారం అందిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో చిత్తూరులో మే 27 నుంచి 31 వరకు బండపల్లి జడ్పీ హైస్కూల్, గుడిపాల సీఎన్‌ఆర్ పాఠశాలలో శిక్షణ తరగతులు జరుగుతాయి. నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం పూడిపర్తిలో మే 13 నుంచి 17 వరకు, బుచ్చిరెడ్డిపెలం మండలం కొత్తల్లులో మే 20 నుంచి 24 వరకు శిబిరాలు నిర్వహిస్తారు. అదనంగా వెంకటాచలం మండలం కనుపూరులో శిబిరం నిర్వహిస్తారు. విశాఖపట్నంలో మే 27 నుంచి 31 వరకు శిబిరం జరుగుతుంది. ఈ శిక్షణా శిబిరాల్లో పాల్గొనే వారు ఈశా గ్రామోత్సవంలో భాగస్వాములు కావడానికి అవకాశముంటుంది. విజేతలు రూ.5లక్షల వరకు బహుమతులు గెలుచుకునే అవకాశముంటుందని ఆ సంస్థ పేర్కొంది.



# నరసరావుపేట బీసీ కాలనీ నందు కార్డెన్-సెర్చ్ ఆపరేషన్ నిర్వహించిన పల్నాడు జిల్లా పోలీసులు.





**క్రైమ్ కౌంటర్: నరసరావుపేట (ప్రతినిధి.జి.ఎం.కె. గాంధీ )**-పల్నాడు జిల్లా ఎస్పి బి.కృష్ణారావు ఆదేశాల మేరకు సోమవారం నరసరావు పేట రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి లోని బీసీ కాలనీ నందు నరసరావుపేట డిఎస్పి యం.హనుమంత రావు పర్యవేక్షణలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రౌడీ షీటర్లు,ట్రబుల్ మాంగర్స్,పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా చేపట్టి ఇళ్లు,పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో సరైన పత్రాలు లేని 24ద్విచక్ర వాహనాలు,ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు. ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ బీసీ కాలనీ లోని ప్రజలతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్మెట్ వాడకం గురించి డిఎస్పి హనుమంతరావు ప్రజలకు అవగాహన కల్పిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే అనర్థాల గురించి వివరించారు. కాలనీలో అనుమానాస్పదంగా ఎవరైనా తిరుగుతున్నట్లయితే 112 కు కాల్ చేయాలని తెలిపారు. పాత కేసుల నిందితులతో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. కాలనీ లో అకారణంగా గొడవలు సృష్టిస్తే సహించేది లేదని,కాలనీ లో ఏ చిన్న సమస్య ఉన్న పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని, గొడవలు సృష్టించే వారి మీద జిల్లా ఎస్పీ ఆదేశానుసారం చట్ట పరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కార్యక్రమంలో నరసరావుపేట రెండవ పట్టణ సిఐ ప్రభాకర్, చిలకలూరిపేట పట్టణ సిఐ రమేష్, నరసరావుపేట రూరల్ ఎస్ఐ కిషోర్ మరియు ఎస్ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# జనతా వారధి కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై బీజేపీ వినతి

**చీరాల మే 4 (క్రైమ్ కౌంటర్):** భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న "జనతా వారధి" కార్యక్రమంలో భాగంగా భవన నిర్మాణ కార్మికుల సమస్యలను చీరాల ఆర్డీవో కార్యాలయంలో డీటీకి వినతి పత్రంగా సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణ కార్మికులకు జారీ చేస్తున్న ఏపీ లేబర్ కార్డు / బీవోసీడబ్ల్యూ కార్డు వ్యవస్థను సరళీకృతం చేసి నిజమైన కార్మికులకు పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని బీజేపీ జనతా వారధి బాపట్ల జిల్లా జట్టు ప్రభుత్వాన్ని కోరింది.

నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో నిర్మాణ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, తమ హక్కుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి బాధాకరమన్నారు. లేబర్ కార్డు ద్వారా లభించే ప్రయోజనాలపై గ్రామస్థాయిలో సరైన అవగాహన లేకపోవడం, మధ్యవర్తుల కారణంగా పేద కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-శ్రమ్, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, శ్రమ యోగి మాంధన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాల మాదిరిగా రాష్ట్రంలో కూడా లేబర్ శాఖ, వెల్ఫేర్ బోర్డు, సచివాలయ వ్యవస్థలు సమన్వయంతో పనిచేసి కార్మికులకు వేగంగా సేవలు అందించాలని కోరారు. ప్రధాన డిమాండ్లు: నమోదు ప్రక్రియ సరళీకరణ, ఆటో రెన్యువల్ అమలు, సింగిల్ విండో క్లెయిమ్ విధానం, వాట్సాప్/టోల్ ఫ్రీ సేవలు, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు, మధ్యవర్తుల నియంత్రణ, డోర్ స్టెప్ సేవలు, లబ్ధిదారుల వివరాల్లో పారదర్శకత.



"కార్మికుడు ఆఫీసుల చుట్టూ తిరగకూడదు... ప్రభుత్వమే కార్మికుడి దగ్గరకు వెళ్లాలి" అని కార్యవలస డాక్టర్ తాడివలస దేవరాజు అన్నారు. పథకాల అమలులో అధికారులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దామిచెట్టి శ్రీనివాసగుప్త, మేడికొండ భరణి రావు, యాల్బూరి మురళి, శయిల కృష్ణార్జున్, కాకరపర్తి సత్యవతి, క్షత్రియ స్వాహాసిని తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు 4 స్థలాల ఎంపిక తుది నిర్ణయం రాష్ట్ర కమిటీదే: ఆనం



**మే 04 క్రైమ్ కౌంటర్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణకు జిల్లాలో నాలుగు చోట్ల స్థలాలు ఎంపిక చేసి నాయకత్వానికి పంపామని దేవదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రాష్ట్ర కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఆదివారం నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టీడీపీ ఆత్మకూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేశ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహిస్తున్న తొలి మహానాడు కావడంతో గుర్తుండిపోయేలా నిర్వహిస్తామన్నారు. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తామని, కార్యక్రమం విజయవంతానికి గ్రామ గ్రామానా పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపిచ్చారు. ఆత్మకూరు నియోజకవర్గాన్ని పసుపుమయం చేస్తామన్నారు. జిల్లాలో విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని.. రూ.3653 కోట్లతో బద్వేలు నుంచి నెల్లూరు వరకు 108.73 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ జరుగుతోందని.. ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు, అనంతసాగరం, కలువాయి, చేజెర్ల మండలాలతోపాటు మనుబోలు, పొదలకూరు, వెంకటాచలం మండలాల మీదుగా రోడ్డు విస్తరణ జరుగుతున్నట్లు తెలిపారు. సమావేశంలో టీడీపీ నేత గిరినాయుడు, మంత్రి కుమార్తె కైవల్య తదితరులు పాల్గొన్నారు.

# ఎండ.. ఆపై చినుకులు



**మే 04 క్రైమ్ కౌంటర్ న్యూస్):** జిల్లాలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయి. వేడి సెగలతో కూడిన గాలులు, ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఒక్కసారిగా గత వారం రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు అత్యధికంగా పెరగడంతో ప్రజలు బయటకు వచ్చేందుకు భయపడే పరిస్థితి నెలకొంది. ఆదివారం మధ్యాహ్నం చిత్తూరు నగరంలో చాలా రోడ్లు, ముఖ్య కూడళ్లు జనం లేక బోసిపోయాయి. గంగవరం, పలమనేరు, పెద్ద పంజాణి మండలాలు ఆరెంజ్ జోన్‌లో చేరాయి. అత్యధికంగా తవణంపల్లెలో 43.8, పలమనేరులో 43.5, నింద్రలో 43.4, నగరిలో 43.2 డిగ్రీల ఉష్ణోగ్రత చేరింది. మండలాల వారీగా పెద్దపంజాణి 42.8, విజయపురం 42.9, గంగాధరనెల్లూరు, ఎస్‌ఆర్‌పురంలో 42.5, గంగవరం 42.4, పెనుమూరు, వెదురుకుప్పంలో 42.3, పూతలపట్టు 42.2, పాలసముద్రం 41.9, చిత్తూరు రూరల్, అర్బన్, గుడిపాల, యాదమరిలో 41.8, ఐరాలలో 41.5, బంగారుపాళ్యంలో 41.4, పులిచెర్ల, రొంపిచెర్లలో 41.1, రామకుప్పం, శాంతిపురంలో 40.9, కార్వేటినగరంలో 40,4,



బైరెడ్డిపల్లెలో 39.8, కుప్పంలో 38.5, వీకోటలో 37.9, గుడుపల్లెలో 37.7డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాయంత్రానికి చిత్తూరులో తుంపర్లతో వాన పడింది.

రెండు మండలాల్లో వర్షం అల్పపీడన ద్రోణి ప్రభావం కారణంగా జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. చిత్తూరు నగరంలో సాయంత్రం తేలికపాటి వర్షం కురవడంతో భానుడి సెగ తగ్గింది. ఆహ్లాదం పెరిగింది. మండలాల వారీగా కార్వేటినగరంలో 16.2, చిత్తూరు అర్బన్‌లో 1.4 మిమీ వర్షం కురిసింది.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక
గత 15 సంవత్సరాలుగా పత్రికా
రంగంలో ప్రత్యేక గుర్తింపు
కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన
పత్రికలో పనిచేసేందుకు
ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు
కావలెను.

APTEL/25/A2843

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

ప్రకాశం | సంపుటి : 02 సంచిక : 156 మంగళవారం 05- 05 - 2026 పేజిలు : 4 వెల. 2

## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349





**క్రైమ్ కౌంటర్ న్యూస్...ప్రకాశం జిల్లా....** చట్టలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి అని లింగ వివక్షత విడానాడాలి అద్దంకి రూరల్ సి ఐ మల్లికార్జున పేర్కొన్నారు సోమవారం అద్దంకి రూరల్ సర్కిల్ పరిధిలో ప్రకాశం జిల్లా పోలీస్ మరియ అధ్యక్షతనహెల్ప్ స్వచ్ఛంద మేదరమెట్ల లోని ఎస్ ఈ కాలనీలోని మహిళలకు వివిధ చట్టాలపై అవగాహన ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అద్దంకి రూరల్ సి ఐ మల్లికార్జున రావు మాట్లాడుతూ చట్టాలు రూపొందించడం ఎంత ముఖ్యమో అదే చట్టాల గురించి ప్రజలకు అవగాహన కలిగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చాలామంది చట్టాల పైన అవగాహన లేకుండా దళారుల చేతుల్లో మోసపోతున్నారని మన జీవన ప్రమాణంలో చట్టాల గురించి ప్రతికూరి అవగాహన కలిగి ఉండాలని మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళ అభివృద్ధి కోసం, బాలహక్కులు పరిరక్షణ కొరకు మహిళలపై బాలికలపై లైంగిక వేధింపులు నిర్మూల కొరకు రాష్ట్ర ప్రభుత్వం చాలా చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఆపదలో ఉన్న ఎవరైనా పోలీస్ టోల్ ఫ్రీ 112 కి సమాచారం ఇస్తే తక్షణమే పోలీస్ సిబ్బంది మిమ్ములను రక్షణకు తీసుకుంటుందని మీకు అన్ని విదల సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు మేదరమెట్ల ఎస్సై ఎస్ కె రఫీ. మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు బానిసలై తమ అమూల్యమైన జీతాలు నాశనం చేసుకుంటున్నారని తల్లిదండ్రులు వర్క నడబడుతున్న ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని తమ బిడ్డల్ని మంచి మార్గంలో ప్రయాణించటానికి కుటుంబ వ్యవస్థ చాలా ప్రధానమైన పాత్ర పోషిస్తుందని టపేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో హెల్ప్ పి యు మెదరమెట్ల ప్రోగ్రాం మేనేజర్ బి దుర్గా సురేంద్ర, ఎం ఈ. ఏ పి మహేష్, అద్దంకి,,, మార్టూరు, కొరిశపాడు నాగులాప్పపడు ఔట్రిచ్ వర్కర్స్ టి దుర్గా భవాని వి . మల్లేశ్వరి,, ఆర్ కృష్ణవేణి, ఎం మల్లేశ్వరి ఎస్కే ఫమీద వివిధ మండలాల్లోని పి. ఈ లు స్థానిక ఆశ కార్యకర్తలు అంగనవాడి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు....



## ప్రజల దాహార్తిని తీర్చాలి! ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** ,పట్టణ పోలీస్ స్టేషన్ ముందు సర్కిల్ పరిధిలో ఉన్న పోలీసులు తమ వంతు బాధ్యతగా ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ఇంటూరి సోమవారం ప్రారంభించారు. మహిళలు, పాదచారులు, ప్రయాణికులు, ఆటోడ్రైవర్లకు ఎమ్మెల్యే ,డీఎస్పీ బాలసుబ్రమణ్యం స్వయంగా మజ్జిగ అందించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో స్తోమత ఉన్నవారు ముందుకు వచ్చి పట్టణంలో చలివేంద్రాలను ఏర్పాటు చేయటం ప్రజల దాహాన్ని తీర్చడం అభినందనీయమని అన్నారు.పోలీసులు తమ డ్యూటీ వరకే పరిమితం కాకుండా మేము సమాజంలో పౌరులమే ఫ్రెండ్లీ పోలీస్ అనే నినాదంతో శ్రీ చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన కందుకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ అన్వర్ భాషను ఎస్సైలను సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ అన్వర్ బాషా, పట్టణ ఎస్సై శివ నాగరాజు, రూరల్ ఎస్సై బాలకృష్ణ, ఉలవపాడు ఎస్సై సుబ్బారావు, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ శ్రేణుల ఆనందోత్సవాలు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు రూరల్ టి.నాగ బ్రహ్మం:** ఇటీవల దేశంలో జరిగిన ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్ అస్సాం పాండిచ్చేరి రాష్ట్రాలలో మెజారిటీ స్థానాలను గెలు సుకుంది. ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకొనుటకు కావలసిన ఆదిక్యతను సాధించుకున్న నేపథ్యంలో పట్టణ భాజపా కార్యాలయంలో నియోజకవర్గంలోని భాజపా శ్రేణులు మిఠాయిలు పంచుకొని స్థానిక తపాలా కార్యాలయం వరకు ర్యాలీగా బయలుదేరి బాణాసంచాను కాల్చి మిఠాయిలను పంచుకున్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మునుపెన్నడు లేనివిధంగా భారతీయ జనతా పార్టీ విజయాన్ని సాధించడం ఆనందదాయకమని పాల్గొన్న వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చుండి మురళీధర్ లింగసముద్రం మండల అధ్యక్షులు ఏడుకొండలు యాదవ్ సీనియర్ నాయకులు మువ్వల భూషయ్య ఘట్టమనేని హరిబాబు మన్నేపల్లి వరప్రసాదరావు జొన్నాదుల సురేష్ ఎస్టి నాయకులు జగన్నాథం వైకుంఠం ఎస్సీ నాయకులు జిమోజెస్ భారతీయ జనతా పార్టీ అభిమానులు విశ్వ హిందు పరిషత్ జిల్లా అధ్యక్షులు ఉప్పుటూరి కొండప నాయుడు ఆర్ఎస్ఎస్ నాయకులు ఆకురాతి బలరామకృష్ణమూర్తి భాజపా నాయకులు



అమలనాధుని మాల్యాద్రి నాయుడు పానెం గాంధీ సంగనమాల్యాద్రి సాధు మాల్యాద్రి గట్టుపల్లి గౌరీ శంకర్ కృష్ణ వేముల సుబ్బారావు తాడికొండ కోటయ్య నల్లమోలు వెంకట మురళీకృష్ణ గోనుగుంట వేణుగోపాల్ దార్ల రాజ్యలక్ష్మి సాధన ఇస్కాల సురేంద్ర నాగినేని ప్రసాదు కూచిపూడి డేవిడ్ కరుణ అజయ్ రెడ్డి పాకల శ్రీనివాసులు డాల్డా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు రామలింగేశ్వర రావు

## శ్రీ చైతన్య విద్యార్థులకు ఎమ్మెల్యే ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కందుకూరు టౌన్,**ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాలలో, ప్రతిభ చూపిన పట్టణం లోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం అభినందించారు. టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలోవిద్యార్థులు జ్ఞాన అన్షు (595), సుప్రీత (595), సేవిత్ (594), మంజునాథ్ రెడ్డి (593) లను ఆయన ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు. ఈకార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మెగోమి, ఆర్ ఐ అనిల్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్ బ్రహ్మయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ శివయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రజలకు సూపర్ గుడ్‌న్యూస్.. కొత్త పింఛన్లపై కీలక అప్‌డేట్!




**క్రైం కౌంటర్ న్యూస్ , మే 04** ఈ పథకం లక్ష్యం కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు. లబ్ధిదారుల గౌరవాన్ని కాపాడటం కూడా. ప్రతి నెల 1వ తేదీన వాలంటీర్లు లేదా గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది నేరుగా లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పెన్షన్ అందజేయడం ఈ పథకానికి ప్రత్యేకతగా నిలుస్తోంది. పథకం కింద వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, మత్స్యకారులు తదితర వర్గాలకు నెలకు రూ. 4,000 చొప్పున పెన్షన్ అందిస్తున్నారు. గతంలో ఇది రూ. 3,000గా ఉండేది. దివ్యాంగులకు రూ. 6,000 వరకు, అలాగే కిడ్నీ వ్యాధులు వంటి తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వారికి రూ. 15,000 వరకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. అర్హులు వీరే.. ఈ పథకం ప్రయోజనాలు పొందాలంటే కొన్ని అర్హతలు ఉండాలి. అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు అయి ఉండాలి. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండటం, కుటుంబ ఆదాయం నిర్దేశిత పరిమితిలో ఉండటం అవసరం. వృద్ధాప్య పెన్షన్ కోసం కనీస వయస్సు 60 సంవత్సరాలు కావాలి. అలాగే నాలుగు చక్రాల వాహనం (టాక్సీ, ట్రాక్టర్ మినహా) లేకపోవడం, నిర్దిష్ట పరిమితి కంటే ఎక్కువ భూమి లేకపోవడం వంటి నిబంధనలు కూడా వర్తిస్తాయి.ఎలా ధరఖాస్తు చేసుకోవాలి? అర్హత కలిగిన వారు ఈ పథకానికి సులభంగా దరఖాస్తు చేసుకోవచ్చు. గ్రామ లేదా వార్డు సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్లను సంప్రదించి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్, ఫోటో వంటి పత్రాలు సమర్పించాలి. దరఖాస్తు అనంతరం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అర్హత నిర్ధారిస్తారు. సాధారణంగా 15 నుంచి 20 రోజుల్లో పెన్షన్ మంజూరు అవుతుంది. అదనంగా నవశకం పోర్టల్ ద్వారా దరఖాస్తు స్థితిని కూడా సులభంగా తెలుసుకునే అవకాశం ఉంది.ఈ విధంగా ఎన్టీఆర్ భరోసా పథకం రాష్ట్రంలో సామాజిక భద్రతను బలోపేతం చేస్తూ, అవసరమైన వారికి ఆర్థిక సామాజిక అండగా నిలుస్తోంది.

## రాకపోకలు ఎలా?

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు** నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణంలోని మున్సిపాలిటీకార్యాలయంలో ఈదురుగాలులకు ఆదివారం రాత్రి చెట్టు కొమ్మ విరిగింది. దీంతో అధికారులు, సిబ్బంది, తదిదారులు రాకపోకలను చేయాలంటే ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురివుతున్నారు. సిబ్బంది చెట్టుకొమ్మను తొలగించిన దాఖలు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెట్టుకొమ్మను తొలగించాలని పలువురు కోరుతున్నారు.



## సింహా, ముత్యపు పందిరి వాహనాలపై వేద సంరక్షకుడి చిద్విలాసం

**క్రైం కౌంటర్ న్యూస్ , మే 04** నాగలాపురంలోని వేదనారాయణ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారు సింహ, ముత్యపు పందిరి వాహనాలపై విహరించారు. ఉదయం మత్స్యావతార మూర్తిగా వేదనారాయణుడు సింహ వాహనంపై పురవీధుల్లో విహరించారు. ఆలయ రాజగోపురం ఎదుట ఉదయం 11 గంటల సమయంలో స్నపన తిరుమంజనం, సాయంత్రం ఊంజల్ సేవలను నేత్రపర్వంగా నిర్వహించారు. రాత్రి వేదనారాయణుడిని సుందరంగా ముస్తాబు చేసి ముత్యపు పందిరి వాహనంపై అధిష్ఠింపజేసి ఊరేగించారు. ఏర్పాట్లను ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాసులురెడ్డి, ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులు, చెంగల్ రాయలు పర్యవేక్షించారు.



# ఉచిత వైద్య శిబిరం



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, పట్టణంలోని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో హోమియో, ఆయుర్వేద వైద్య శిబిరముసోమవారం జరిగింది. డాక్టర్లు లక్ష్మీ కుమారి, రత్నవలి రోగులకు మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మా మధ్య ఎలాంటి విబేధాల్లేవు

## చిన్నపాటి వివాదం.. దాడిగా ప్రచారం జరిగింది

## ఎంపీ దగ్గుమళ్ల, ఎమ్మెల్యే గురజాల వెల్లడి

క్రైం కౌంటర్ న్యూస్ , మే 04 తమ మధ్య ఎలాంటి విబేధాలు లేవని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. చిత్తూరు నగరం లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం వీరు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. డ్వాక్రా సంఘంలో ఆర్థిక లావాదేవీలకు సంబంధించి చిన్నపాటి తగాదా, దాడిగా ప్రచారం జరిగిందని చెప్పారు. ఇది ఒక దురదృష్టకర సంఘటన అని, తమ ప్రమేయం లేకుండానే ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే అనే దుష్ప్రచారం జరిగిందని వివరించారు. వాస్తవంగా తమ మధ్య ఎలాంటి వివాదాలు లేవని చెప్పారు. గడచిన రెండేళ్లలో తాము చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం కలసికట్టుగా కృషి చేస్తున్నామని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో అధికారులను, నాయకులను సమన్వయం చేసుకుని నియోజకవర్గ అభివృద్ధి ముందుకు సాగుతోందని చెప్పారు. గత రెండేళ్లలో ఎక్కడా ఏ అధికారిని మార్చడం గాని, వేరే రకంగా ఇబ్బందులు పెట్టడంగానీ జరగలేదన్నారు. నగరపాలక సంస్థలో జరిగిన ఘటనలోనూ మాటల వివాదం కాస్త దాడిగా ప్రచారం జరిగిందని చెప్పారు. అందరూ పనిచేసేది ప్రజలకోసమేనని , అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తామని చెప్పారు. కాగా ఈ వివాదాలకు కారణమైన ఇరువర్గాలను విలేకరుల సమావేశంలో మాట్లాడించారు. కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకులు, ఆర్పీలు, ఆ సంఘం నేతలు పాల్గొన్నారు.

# అధికారులపై చర్యలేవీ?

## రాక్రీట్ వ్యవహారంలో వార్డు ఎమినిటీస్ కార్యదర్శులకు షోకాజ్


## సంస్థపై రెండు పోలీస్ స్టేషన్‌లలో కేసులు



క్రైం కౌంటర్ న్యూస్ , మే 04 పేదల కోసం సెంటు స్థలంలో ఇళ్లు నిర్మించకుండా మధ్యలోనే ఉడాయించిన రాక్రీట్ ఇన్‌ఫ్రా సంస్థ అక్రమాలకు అన్ని రకాలుగా సహకరించిన హౌసింగ్ అధికారులపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు ఇచ్చిన వివరణలపై తదుపరి చర్యలు కనిపించడం లేదనే వాదన వినిపిస్తోంది.

జిల్లాలోని పైడివాడ అగ్రహారం, నంగినారపాడు, గొల్లలపాలెం, గంగవరం, నడుపూరులో 14,627 ఇళ్ల నిర్మాణ బాధ్యతలను రాక్రీట్ సంస్థకు అప్పగించగా 14,021 నిర్మాణాలు ప్రారంభించింది. అయితే నిర్మాణ అవసరానికి మించి ఇనుము, సిమెంట్, ఇసుక సరఫరా చేయడంతో పాటు అధికంగా బిల్లులు చెల్లించారు. దీనిపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణచేసి అక్రమాలను నిర్ధారించింది. దీంతో రాక్రీట్ నుంచి రూ. 22.72 కోట్లు రికవరీ చేయాలని నివేదికలో పేర్కొంది. అదే సమయంలో హౌసింగ్ అధికారులు, వార్డు ఎమినిటీస్ కార్యదర్శుల పాత్రను నివేదికలో ప్రస్తావించిన విజిలెన్స్ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది నుంచి వివరణ తీసుకుంది. నాలుగు లేఅవుట్‌లలో అక్రమాలకుగాను హౌసింగ్ కార్పొరేషన్‌లో అప్పటి ఈఈ సత్యనారాయణ, డీఈలు బీఆర్వీ. ప్రసాదరావు, ఆర్.ప్రసంగరాజు, వి.రామకృష్ణ, కేవీ సూర్యారావు, ఏఈలు గోపాలకృష్ణ, ఎంఎం. నాయుడు, దీపక్‌లు ఇచ్చిన వివరణలపై విజిలెన్స్ అసంతృప్తి వ్యక్తం చేసింది.

అక్రమాలపై ఆగ్రహంఇళ్ల నిర్మాణంలో సిమెంట్, ఇసుక, ఇనుము సరఫరా నుంచి వినియోగంపై వరకు తమకు సంబంధంలేదని వివరణ ఇవ్వడంపై విజిలెన్స్ తప్పుబట్టింది. నిర్మాణ సంస్థకు ఇచ్చిన మెటీరియల్ కంటే తక్కువగా వినియోగం జరిగిన విషయాన్ని ధ్రువీకరించడంలో ఎమినిటీస్ కార్యదర్శులు, హౌసింగ్ అధికారులు విఫలమయ్యారని విజిలెన్స్ నిర్ధారించింది. క్షేత్రస్థాయిలో నిర్మాణాలను కచ్చితంగా గుర్తించకుండా ఇచ్చిన మెటీరియల్ మేరకు బిల్లులు అప్‌లోడ్ చేశారని, తద్వారా సదరు నిర్మాణ సంస్థకు మేలుచేశారని గుర్తించింది. రాక్రీట్ సంస్థ నుంచి రూ. 22.77 కోట్లు రికవరీ చేయాలని నివేదికలో పేర్కొన్న నేపథ్యంలో హౌసింగ్ అ?ధికారులు, వార్డు ఎమినిటీస్ కార్యదర్శులపై చర్యలకు సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో 30 మంది వార్డు ఎమినిటీస్ కార్యదర్శులకు మునిసిపల్ పరిపాలనా శాఖ షోకాజ్‌లు జారీచేసింది. కాగా హౌసింగ్ అధికారులు తమకు సంబంధంలేదని ఉన్నతాధికారులకు వివరణ ఇచ్చి తప్పించుకున్నారనే వాదన వినిపిస్తోంది.



# మామిడి ధర ఢమాల్

## విదేశాలకు నిలిచిన ఎగుమతులు

## పొరుగు రాష్ట్రాల్లో అమ్మినా నష్టాలే

## రూ.30 మించని నంబర్‌వన్ బంగినపల్లి

## తోతాపురి ధర పతనం

## మామిడి రైతు కుదేలు

క్రైం కౌంటర్ న్యూస్ , మే 04 యుద్ధం ప్రభావం వల్ల గల్ఫ్ దేశాలకు మన ఉద్యాన ఉత్పత్తుల ఎగుమతులు నిలిచిపోయాయి. ఇది ఈ సీజన్‌లో అధికంగా వచ్చే మామిడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఎగుమతులు లేక.. ధర పతనం కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. అసలే నల్లి తామరతో ఆశించిన స్థాయిలో దిగుబడులు రాక అల్లాడుతున్న రైతులను... ధర పతనం మరింత కుంగదీస్తోంది. ఏటికేడాది ధర లేక మామిడి రైతులు కొన్నేళ్లుగా నష్టాలను చవిచూస్తున్నారు. ఈ ఏడాది అయినా ధరలు ఆశించిన స్థాయిలో ఉంటాయనుకుంటే.. పశ్చిమాసియా యుద్ధంతో ఎగుమతులు ఆగిపోవడం, హోటల్స్ మూతపడటం, డీజిల్ సంక్షోభం వంటి ప్రతికూల పరిస్థితులు రైతుల మార్కెటింగ్ అవకాశాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఏప్రిల్ మొదటి వారం నుంచే సైజులను బట్టి కాయలు కోయాల్సి ఉండగా, కూలీల కొరతతో కోతలు సాగలేదు. ఏప్రిల్ ముగింపులో కాయలన్నీ ఒకేసారి కోతకు రావడం, మార్కెట్‌లోకి ఒకేసారి కాయలు పెద్ద ఎత్తున రావడంతో ధరలు పతనమయ్యాయని రైతులు చెబుతున్నారు. ఢిల్లీ సేఠ్‌లు (కమీషన్ వ్యాపారులు) సిండికేట్‌గా ఏర్పడి ధరలు పెరగకుండా చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. మరోపక్క నల్లి తామర వల్ల ఈ ప్రాంతంలోని తోటల్లోని మామిడి కాయలు నాణ్యత లేక.. ఇతర ప్రాంతాల కాయలతో పోటీ పడలేకపోతున్నాయి. ఈ కారణంతో ధరలు పతనమయ్యాయని రైతులు వాపోతున్నారు.

తోతాపురి ధర అమాంతం పతనం

తోతాపురి (కలెక్టర్) రకం మామిడి ధరలు అమాంతం పతనమయ్యాయి. ప్రస్తుతం తోతాపురి కాయ రూ.4-7 ఉంది. యుద్ధ సమయంలో పంపించిన జ్యూస్ వెనక్కి రావడంతో.. తోతాపురిని కొనేందుకు జ్యూస్ ఫ్యాక్టరీ యజమానులు ముందుకు రాకపోవడం ధర పడిపోవడానికి కారణంగా తెలుస్తోంది.

పొరుగు రాష్ట్రాలకు పంపినా

బంగినపల్లి రకం మామిడికాయలను కొందరు రైతులు నాందేడ్, ఇండోర్ వంటి ప్రాంతాలకు తీసుకెళ్లినా.. అక్కడా ధర రావట్లేదు. అక్కడ కాయకు రూ.20, రూ.30 మాత్రమే లభిస్తుండటంతో ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. మహారాష్ట్రలోని నాందేడ్, అమరావతి, ఇండోర్ వంటి నగరాల్లో అమ్మకాలు, కొనుగోళ్లు జరగడం లేదని, అందుకే ధరలపై ప్రభావం పడిందని అక్కడి సేఠ్‌లు అంటున్నారు.

కాయలకు కవర్లు కట్టినా..!

కోతల ప్రారంభ సమయంలో కవర్లలో పండించిన మామిడి టన్ను రూ.1.7 లక్షలు, రూ.1.80 లక్షలు పలికింది. ప్రస్తుతం ఆ కాయలకూ గిరాకీ బాగా తగ్గింది. నాందేడ్, అమరావతి మార్కెట్‌లో కవర్లు కట్టిన మామిడికాయలు టన్ను రూ.50-60 వేలే పలుకుతోందని అక్కడికి వెళ్లిన ఎన్టీఆర్ జిల్లా రైతులు వాపోతున్నారు.

టన్నుకు క్వింటాన్నర కాయలు తరుగు

మామిడి కాయల కొనుగోలు సమయంలో టన్ను కాయలకు క్వింటాన్నర కాయలను తరుగు కింద తీయడంతో రైతులు నష్టపోవాల్సి వస్తోంది. నాణ్యత లేనందునే తరుగు కింద కాయలు తీస్తున్నామని కమీషన్ వ్యాపారులు అంటున్నారని రైతులు వాపోతున్నారు.

తోటలను వదిలేయడం మేలు

# స్పా ముసుగులో వ్యభిచారం

క్రైం కౌంటర్ న్యూస్ , మే 04 స్పా సెంటర్ ముసుగులో వ్యభిచారం జరుగుతుండడంతో పోలీసులు దాడిచేసి నలుగురు మహిళలు, ఇద్దరు విటులతో సహా నిర్వాహకులను అరెస్టు చేశారు. ద్వారకానగర్ రెండో లైన్ జీవీకే టవర్స్ రెండో అంతస్థులో బెల్ల థాయ్ స్పా, ఫుట్ రిలీఫ్ సెంటర్‌ను దాసరి కొండయ్య, వడ్డె స్వప్న అనే ఇద్దరు నిర్వహిస్తున్నారు. ఈ సెంటర్‌కు మేనేజర్‌గా గాంధీ సాయికుమార్, రిసెప్షనిస్ట్‌గా మేడిశెట్టి రేవతి పనిచేస్తున్నారు. స్పా పేరుతో మగవారికి ఆడవారితో మసాజ్ చేయించడంతో పాటు వ్యభిచారం నిర్వహిస్తున్నారు. దీనిపై అందిన సమాచారం మేరకు ద్వారకా సీఐ వెంకటరమణ, టాస్క్‌ఫోర్సు పోలీసులతో కలిసి ఆదివారం దాడి చేశారు.

పోలీసులు దాడి చేసిన సందర్భంలో కుమార్ ప్రభు, తొంగ దేముడునాయుడు మసాజ్ చేయించుకుంటూ పట్టుబడ్డారు. వారికి ఇద్దరు మహిళలు అర్ధనగ్నంగా మసాజ్ చేస్తున్నట్టు గుర్తించారు. స్పా సెంటర్‌లో పనిచేస్తున్న నలుగురు మహిళలను, వారి నుంచి 6 మొబైల్ ఫోన్లు, ఒక డీవీఆర్, లెనోవా ట్యాబ్, రూ.14,300 నగదు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు స్పా నిర్వహణకు సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ మహిళలను శక్తి సదన్ హోమ్‌కు తరలించారు.

స్పా సెంటర్ నిర్వాహకులు, ఇద్దరు మసాజ్ చేయించుకున్న పురుషులపై సీఐ వెంకట రమణ కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిచారు.

# ప్రశాంతంగా నీట్




క్రైం కౌంటర్ న్యూస్ , మే 04 చిత్తూరులోని మూడు పరీక్షా కేంద్రాల్లో ఆదివారం నీట్ ప్రశాంతంగా జరిగింది. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఏఎంఎస్, బీహెచ్ఎంఎ?స వంటి మెడికల్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నేషనల్ ఎలిజిబులిటీ కం ఎంట్రన్స్ టెస్టు (నీట్) నిర్వహించారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. ఉదయం 10 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. వీరిని ఆయా సెంటర్లలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంట వరకు సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేసి, పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. ప్రతి సెంటర్‌లోనూ విద్యార్థినులను ప్రత్యేకంగా తనిఖీలు చేయడంతో పాటు హెయిర్ క్లిప్పులు, ఆభరణాలు, చేతికి, కాలికి కట్టిన దారాలు తొలగింపచేశారు. సెల్‌ఫోన్ల డిపాజిట్‌కు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. వేసవి నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు వేచి ఉండేందుకు షామియానా వేసి తాగునీటి సౌకర్యం కల్పించారు. మూడు కేంద్రాల్లో మొత్తం 1060 మంది విద్యార్థులకు గాను 1020 మంది హాజరయ్యారు. 40 మంది పరీక్షలకు రాలేదని సిటీ కోఆర్డినేటర్ జీవనజ్యోతి తెలిపారు. పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 456 మందికి గాను 441, సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో 220కి 214 మంది, లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీషు మీడియం స్కూల్లో 384కు 365 మంది హాజరయ్యారన్నారు. విద్యుత్తుకు అంతరాయం లేకుండా ఆయా సెంటర్లలో జనరేటర్లు ఏర్పాటు చేశారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో భద్రతను డీఎస్పీ వెంకటనారాయణ పర్యవేక్షించారు. టూటౌన్ సీఐ నెట్టికంఠయ్య, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అన్నదానం సమాజం భూములు నూజివీడు జమీందారువే..

## 146.68 ఎకరాలు రాజా వెంక టాద్రి అప్పారావు బహదూర్ దానం ఇచ్చినవే!

## - దేవదాయశాఖ కమిషనర్‌కు ప్రాథమిక వివరాలు అందించిన ఏసీ

## - మరో వారంలో రంగంలోకి రాష్ట్ర విజిలెన్స్ బృందం

బాటసారులు, విద్యార్థుల అన్నదానం కోసం 'విజయవాడ అన్నదాన సమాజం ట్రస్టు'కు ఆరు దశాబ్దాల కిందట దాతలు ఇచ్చిన భూములు ఎవరివన్నది వెలుగులోకి వచ్చింది.. ట్రస్టుకు సంబంధించి కైకలూరు నియోజకవర్గంలో అన్యాక్రాంతమైన 146.68 ఎకరాల భూములు నూజివీడు జమీందారు రాజా వెంకటాద్రి అప్పారావు బహదూర్ దానం చేసినట్టు తెలుస్తోంది. రెవెన్యూ రీసెటిల్‌మెంట్ రిజిస్టర్ (ఆర్ఎస్ఆర్)లో కైకలూరు భూములకు సంబంధించి ఇదే పేరు కనిపిస్తోంది. ట్రస్టుకు రాజా వెంకటాద్రి అప్పారావు ఇచ్చిన భూములు ఎలా అన్యాక్రాంత మయ్యాయన్నది ఇప్పుడు తేలాల్సి ఉంది.

రంగంలో దిగనున్న విజిలెన్స్ విభాగం 'లో ప్రచురితమైన విజయవాడ అన్నదానం సమాజం ట్రస్టు భూముల అన్యాక్రాంతంపై రాష్ట్ర ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర విజిలెన్స్ డీజీకి లేఖ రాయటంతో.. ఈ భూముల వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. విజిలెన్స్ విభాగం ఈ వ్యవహారంపై దృష్టి సారించింది. మరోవైపు దేవదాయశాఖ కమిషనర్ కూడా అంతర్గత విచారణ జరుపుతున్నారు. ఎన్టీఆర్ జిల్లా దేవదాయశాఖ అధికారి షణ్ముగం దీనిపై దేవదాయ శాఖ కమిషనర్‌కు ప్రాథమిక నివేదిక ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ నివేదిక ప్రకారం .. విజయవాడ అన్నదానం ట్రస్టు చాలా కాలంగా దేవదాయశాఖకు లెక్కలు చెప్పటం లేదని సమాచారం. ట్రస్టుకు ఈవోను నియమించాల్సిందిగా ఆయన ప్రతిపాదించినట్టు సమాచారం. ఇంత వరకు బాగానే ఉన్నా.. భూముల లెక్కలు తీసే పనిలో మాత్రం జాప్యం జరుగుతోంది. దేవదాయశాఖ కమిషనర్ తక్షణం ఈ వ్యవహారంపై జోక్యం చేసుకుని భూముల లెక్కలు తీయాల్సి ఉంది. దేవదాయశాఖ రికార్డుల ప్రకారం చూసినా.. ట్రస్టు రికార్డుల ప్రకారం చూసినా ఈ భూములు ఎలా దానంగా వచ్చాయో స్పష్టమైన రికార్డులు ఉన్నాయి. కాబట్టి రెవెన్యూ రికార్డులను కూడా మరోసారి పరిశీలించటం ద్వారా ఈ భూములు ఎవరు ఇచ్చారన్నది తెలుసుకోవచ్చు. మండవల్లి మండలం పెరికిగూడెంలో భూములు విజయవాడ అన్నదానం ట్రస్టుకు ఇచ్చిన 146.68 ఎకరాల భూములు కైకలూరు నియోజకవర్గం మండవల్లి మండలంలోని పెరికిగూడెం గ్రామంలో ఉన్నాయి. ఈ భూములు 445, 448, 621, 626, 627, 628, 630, 631, 633, 636, 639, 640, 641, 643, 644, 645, 646, 647, 648, 649, 650, 651, 652, 658, 659 సర్వే నెంబర్లలో ఉన్నాయి. సర్వే నెంబర్లు అన్నింటికీ కూడా ఆర్ఎస్ఆర్‌లో రాజా వెంకటాద్రి అప్పారావు బహదూర్ పేరుతోనే ఉండటం గమనార్హం. రాజా వెంకటాద్రి అప్పారావు ఇచ్చిన భూములు ఎలా చేతులు మారాయి ? ఎవరి ద్వారా చేతులు మారాయి ? ఎంతమంది చేతులు మారాయి ? అన్నది సబ్‌రిజిస్ట్రేషన్ అధికారుల నుంచి డేటా తీసుకోవచ్చు. నిర్దేశిత సర్వే నెంబర్లకు సంబంధించిన ఈసీలను తీసుకున్నా కూడా స్వల్ప సమయంలోనే ఆక్రమణదారుల డేటా వస్తుంది. ఈ భూములను కొనుగోలు చేసిన వారెవరో తెలుస్తుంది. భూములను కొనుగోలు చేసిన వారు అమాయకులైతే.. వీటిని అన్యాక్రాంతం చేసిన వారెవరో తెలుసుకోవటానికి అవకాశం ఉంటుంది. మరో వారం రోజుల్లో ఈ భూముల అన్యాక్రాంతం వ్యవహారంపై విచారించడానికి రాష్ట్ర విజిలెన్స్ బృందం కూడా రంగంలోకి దిగబోతోంది. ట్రస్టు సభ్యుల పాత్ర ఉందా ? దేవదాయ శాఖ అధికారుల పాత్ర ఉందా ? రాజకీయ శక్తుల పాత్ర ఉందా అన్నది నిగ్గు తేలనుంది. దేవదాయశాఖ కమిషనర్ తక్షణం ఈ భూముల లావాదేవీల వివరాలను రిజిస్ట్రేషన్ శాఖ నుంచి పొందగలిగితే.. పని సులువు అవుతుంది.



# 'కూలి'న ప్రాణం

**శ్లాబు ఎత్తు పెంచేందుకు యజమాని యత్నం**
**జాకీలతో పనులు చేపట్టిన ఆరుగురు కూలీలు**
**ఒక్కసారిగా కుప్పకూలిన శ్లాబు**
**శిథిలాల్లో చిక్కుకుని ఒకరి దుర్మరణం**
**మరో ముగ్గురికి గాయాలు**
**వికాస్‌నగర్‌లో సంఘటన**

రోడ్డు విస్తరణలో భాగంగా డ్రైనేజీ ఎత్తు పెరగడంతో తన షాపులోకి రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదురవుతుండడంతో దానిని ఎత్తు పెంచేందుకు యజమాని చేసిన ప్రయత్నం ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. శ్లాబ్‌ను ఎత్తు చేసేందుకు కూలీలు జాకీలతో పనులు ప్రారంభించగా ఒక్కసారిగా కుప్పకూలి ఓ కార్మికుడు శిథిలాల కింద చిక్కుకుని మృతిచెందాడు. మరో ముగ్గురు గాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో జరిగింది.

పెదగంట్యాడ మండలం వికాస్‌నగర్‌కు చెందిన నవీన్‌కుమార్‌కు మెయిన్ రోడ్డు పక్కన ఓ షాపు ఉంది. ఇటీవల జీవీఎంసీ మెయిన్ రోడ్డు ఆధునికీకరణ పనులను చేపట్టింది. ఇందులో భాగంగా షాపు ముందు డ్రైనేజీ ఎత్తు పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో షాపులో నిర్వహిస్తున్న ఫొటో స్టూడియోను మరో ప్రాంతానికి మార్చారు. శ్లాబ్ ఎత్తు పెంచి, దానికి అనుగుణంగా గోడలు పెంచాలన్న ఉద్దేశంతో షాపు యజమాని గాజువాక మార్కెట్‌కు చెందిన ఆరుగురు కూలీలను నియమించుకున్నారు. వీరంతా ఆదివారం పనులకు వచ్చి 13 అడుగుల పొడవు 12 అడుగుల వెడల్పుకలిగిన శ్లాబును 12 జాకీలతో పైకి ఎత్తే ప్రయత్నంచేశారు. కాగా షాపు అప్పటికే శి?థిలావస్థలో ఉండడంతో విరిగిపోయి కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో కార్మికుడు తిమ్మల నాగేశ్వరరావు (38) శిథిలాల కింద నలిగి మృతి చెందాడు. ప్రసాదరావు, గొర్ల నారాయణరావు, సత్యనారాయణ స్వల్పగాయాలతో బయటపడ్డారు. శ్లాబునకు బయట నుంచి జాకీలు వేస్తున్న రాజు, నారాయణరావు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.

సమాచారం మేరకు న్యూపోర్టు సీఐ టి.కామేశ్వరరావు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని కేజీహెచ్‌కు తరలించారు. పెదగంట్యాడ అగ్నిమాపక విపత్తుల నిర్వహణ శాఖ సిబ్బంది కూడా చేరుకుని, నాగేశ్వరరావు మృతదేహాన్ని వెలికి తీసేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. జాకీలను ఉపయోగించి శిథిలాలను ఎత్తేందుకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. దీంతో గంగవరం పోర్టు నుంచి భారీ క్రేన్‌ను రప్పించి, రాత్రి 8.30 సమయంతో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. షాపు యజమాని నవీన్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, న్యూపోర్టు సీఐ కామేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాలో మరో రెండు కోర్టులు

**గాజువాకలో ఫ్యామిలీ కోర్టు**
**భీమిలిలో సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి కోర్టు**
**ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి**



**క్రైం కౌంటర్ న్యూస్ , మే 04** జిల్లాలో ఆదివారం రెండు కోర్టులను హైకోర్టు న్యాయమూర్తులు ప్రారంభించారు. వీటి ద్వారా కక్షిదారులకు న్యాయ సేవలు మరింత చేరువకానున్నాయన్నారు. గాజువాక కోర్టు కాంప్లెక్స్‌లో నిర్మించిన ఫ్యామిలీ కోర్టును హైకోర్టు జడ్జి జస్టిస్ రవినా?థ్ తిల్హారి ప్రారంభించారు. దీనిద్వారా కేసులు త్వరితగతిన పరిష్కారమయ్యే ఉంటుందన్నారు. భీమిలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి కోర్టును జస్టిస్ రవినాథ్ తిల్హారి ప్రారంభించారు. ప్రథమ సీనియర్ సివిల్ జడ్జిగా డి.సోని బాధ్యతలు స్వీకరించారు. అతిథులను భీమిలి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్.జనార్ధనరావు సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ డివిజన్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు కావడం ఆనందంగా ఉందన్నారు. కోర్టు మంజూరు కావడానికి సహకరించిన హైకోర్టు జడ్జి జస్టిస్ రవి చీమలపాటికి కృతజ్ఞతలు తెలిపారు. భీమిలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ డి.సౌజన్య కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమాల్లో హైకోర్టు జడ్జి జస్టిస్ రవి చీమలపాటి, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి చిన్నంశెట్టి రాజు, మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి వెంకటరమణ, గాజువాక ఎనిమిదో డిస్ట్రిక్ జడ్జి ఎస్.కవిత, ఎనిమిదో అడిషనల్ డిస్ట్రిక్ అండ్ సెసన్స్ జడ్జి జి.షణ్ముఖరావు, మూడో అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ వి.పల్లవి, జడ్జిలు ఎంవీ.శేషమ్మ, వై.శ్రీలక్ష్మి, ఎ.రమేష్, న్యాయవాదులు ఎంఎస్ గౌతమ్, పి.వెంకటేశ్వరరావు, అండిబోయిన లక్ష్మి, నాగదేవి, ఆదిలక్ష్మి, సీతామహాలక్ష్మి, మల్లిక వెంకటలక్ష్మి, శ్యామ్, లక్ష్మణ్, విశాఖ నార్త్ ఏసీపీ అప్పలరాజు, భీమిలి తహశీల్దార్ పైల రామారావు పాల్గొన్నారు.

# ఖైదీల సొమ్ముకూ కక్కుర్తి!

**పెట్రోలు బంకుల ఆదాయం భారీగా మళ్లింపు**
**జైళ్లశాఖలో పక్కదారి పట్టిన కోట్ల రూపాయలు**
**నెలలోగా చెల్లించకపోతే చర్యలు: ప్రిజన్స్ డీజీ**
**15ఏళ్ల సంక్షేమ నిధిపై ఆడిట్ చేపట్టాలని ఆదేశం**
**సీసీ కెమెరాలు, లైవ్ వైర్‌తో భద్రత కట్టుదిట్టం**
**పదోన్నతులు, పారదర్శక బదిలీలపై హర్షం**



**క్రైం కౌంటర్ న్యూస్ , మే 04** జైళ్లలో పెట్రోల్ బంకుల ఆదాయం అడ్డగోలుగా దారిమళ్లుతోంది. అక్రమాలకు పాల్పడుతున్న కొందరు అధికారులు సంక్షేమ ఫండ్ ఆడిట్ జరగకుండా ఇన్నాళ్లూ జాగ్రత్తపడ్డారు. ఇప్పుడు ఆ అధికారులకు ఇన్‌చార్జి డీజీ బాలసుబ్రహ్మణ్యం షాక్ ఇచ్చారు. గత 15ఏళ్లకు సంబంధించి మొత్తం ఆడిట్ చేపట్టాలని ఆదేశాలివ్వడంతో రూ.కోట్లు స్వాహా చేసిన అవినీతి అధికారులు వణుకుతున్నారు. రాష్ట్రంలోని నాలుగు కేంద్ర కారాగారాలు, ఎనిమిది జిల్లా జైళ్లు, 90 వరకూ ఇతర సబ్ జైళ్లలో సుమారు 7వేల మందికి పైగా ఖైదీలు ఉన్నారు. నేర నిరూపణతో జైలుకొచ్చిన ఖైదీల్ని సంస్కరించి శిక్షాకాలం పూర్తయ్యాక వారిని మరోమారు తప్పు చేయకుండా ఉండేలా బయటికి పంపిస్తారు. ఈ ప్రక్రియకు అవసరమైన నిధులను పెంట్రోలు బంకుల ద్వారా జైళ్ల శాఖ సమకూర్చుకుంటోంది. రాష్ట్రవ్యాప్తంగా జైళ్ల ప్రాంగణాల్లో 25 పెట్రోలు బంకులు ఉండగా ప్రతి నెలా కనీసం రూ.కోటి తగ్గకుండా ఆదాయం వస్తోంది. ఈ సొమ్మును ఖైదీల సంక్షేమానికి వినియోగించాల్సి ఉంది. అయితే కొందరు అవినీతి అధికారులు తమ విలాసాల కోసం ఆ నిధులను పక్కదారి పట్టించారు. అనధికారిక సమాచారం మేరకు.. ఖైదీల సంక్షేమ నిధి నుంచి వచ్చే వడ్డీని వీరు సొంతానికి వాడేసుకున్నట్లు పక్కా ఆధారాలు బయట పడటంతో జైళ్ల శాఖ ఇన్‌చార్జి డీజీ తాజాగా ఏకధాటిన 12 గంటల పాటు సమీక్షించారు. రూ.కోట్ల విలువైన పెట్రోలు, డీజీలు అప్పుగా పోశామని కొందరు అధికారులు చెప్పడంతో వెంటనే ఆ మొత్తం వసూలు చేయాలని, ఇకపై ప్రతినెలా 10వ తేదీ లోపు పెట్రోలు బంకుల నుంచి వచ్చే ఆదాయాన్ని ఖైదీల సంక్షేమ నిధిలోకి జమ చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఇప్పటివరకూ ఖైదీల సంక్షేమ నిధి రూ.100 కోట్లు ఉన్నట్లు తేలినా మరో రూ.20 కోట్లకు పైగా పక్కదారి పట్టినట్లు తేలింది. అందులో రూ.12కోట్లు వెంటనే చెల్లించాలని, మిగతా మొత్తం నెల రోజుల్లో జమ చేసేందుకు గడువు ఇచ్చినట్లు తెలిసింది. డబ్బులు చెల్లించకపోతే క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోనని డీజీ హెచ్చరించడంతో బాధ్యులైన అధికారుల గుండెల్లో రాయి పడిందని సమాచారం. కార్పస్ ఫండ్, సిబ్బంది సంక్షేమ నిధి ఖర్చుల వివరాల్లో అవకతవకలు కనిపించడంతో 15ఏళ్ల నుంచి పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహించాలని బాలసుబ్రహ్మణ్యం ఆదేశించడం ప్రకంపనలు సృష్టిస్తోంది.

**సిబ్బందిలో సంతోషం**

గతేడాది జైళ్ల శాఖ సిబ్బంది బదిలీల సందర్భంగా అధికారుల బేరసారాలపై బహిరంగ విమర్శలు వచ్చాయి. వీటన్నింటికి చెక్ పెడుతూ మూడేళ్లు దాటిన అందరినీ బదిలీల పరిధిలోకి తీసుకొచ్చారు. ప్రతి ఒక్కరికీ మూడు ఆప్షన్లు ఇచ్చి, వారి ప్రాంతానికి 200 కి.మీ. దూరంలోపు పనిచేసేలా డీజీ నిర్ణయం తీసుకున్నారు. అలాగే శాఖలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పదోన్నతి లభించింది. సోమవారం వందల మందికి పదోన్నతులకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడే ఆవకాశం ఉంది. డీజీ చొరవతో పూర్తి పారదర్శకంగా బదిలీలు నిర్వహించడంతో పాటు పదోన్నతుల ఫైల్‌కు ఎట్టకేలకు మోక్షం లభించడంతో సిబ్బందిలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

**భద్రతకు అత్యంత ప్రాధాన్యం**

రాష్ట్రంలోని జైళ్ల నుంచి తప్పించుకుని పారిపోతున్న ఖైదీల సంఖ్య ఇటీవల పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు, వాకీటాకీలు, మెటల్ డిటెక్టర్లు, సెల్‌ఫోన్ డిటెక్టర్లు కొనుగోలు చేయాలన్న కసరత్తు మూడేళ్లుగా సాగుతున్నా కొలిక్కి రాలేదు. అవసరం మేరకు వాటిని వెంటనే కొనుగోలు చేయడంతో పాటు అన్ని జైళ్లలోనూ ప్రహరీలపై లైవ్ విద్యుత్ వైర్ ఏర్పాటు చేయాలని తాజా సమీక్షలో డీజీ నిర్ణయించారు. రాష్ట్రంలోని అన్ని జైళ్ల పరిధిలో ఉన్న భూముల్ని గుర్తించి కంచె ఏర్పాటు చేసి కాపాడాలని ఆదేశాలిచ్చారు.

**అమరావతిలో సెంట్రల్ జైలు.. ట్రైనింగ్ సెంటర్**

రాష్ట్రంలో ప్రస్తుతం కడప, నెల్లూరు, రాజమహేంద్రవరం, విశాఖపట్నంలలో నాలుగు కేంద్ర కారాగారాలు ఉన్నాయి. రాజధాని నిర్మాణంలో భాగంగా అమరావతిలో అధునాతన కేంద్ర కారాగారంతో పాటు సిబ్బంది శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జైళ్ల శాఖ నిర్ణయం తీసుకుంది. కేంద్రం మంజూరు చేసిన రూ.200 కోట్ల నిధులతో సెంట్రల్ జైలు నిర్మించేందుకు అవసరమైన స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూప్రతిపాదనలు సిద్ధం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఏపీలో బోస్టల్ స్కూల్ (మైనర్ల కారాగారం) లేకపోవడంతో తక్షణమే నెల్లూరు కేంద్ర కారాగారంలోని ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేయడంపైనా సమీక్షలో చర్చించారు.

# కృష్ణా యూనివర్సిటీ ప్రాంగణం మెరక చేయకుండా ఏళ్ల తరబడి జాప్యం

**స్టేడియం నిర్మాణానికి ముందుకు పడని అడుగు**
**- వ్యవసాయ పరిశోధనా క్షేత్రానికి అధికారికంగా అందని భూమి పత్రాలు**
**- పట్టించుకోని అధికారులు, పాలకులు**
**- విమర్శలు చేస్తున్న ప్రజలు**



**క్రైం కౌంటర్ న్యూస్ , మే 04** కృష్ణా యూనివర్సిటీ ప్రాంగణం మెరక పనులు ఇప్పట్లో జరిగేలా కనిపించడంలేదు. భవనాల ముందు, యూనివర్సిటీకి వెళ్లేదారులు తప్ప మిగిలిన ప్రాంతాన్ని అలాగే వదిలేశారు. ఆదివారం నీట్ పరీక్ష ఇక్కడ జరిగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు యూనివర్సిటీ ప్రాంగణాన్ని చూసి ముక్కున వేలేసుకున్నారు. బందరు మండలం రుద్రవరంలోని కృష్ణా వర్సిటీ ప్రాంగణం 102.50 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. అకడమిక్ బ్లాక్, అడ్మినిస్టేటివ్ బ్లాక్‌లను రూ.87 కోట్ల వ్యయంతో నిర్మాణం చేశారు. భవనాలు, రహదారులు తప్ప యూనివర్సిటీ ప్రాంగణమంతా తుమ్మచెట్లు, పిచ్చమొక్కలు, గొతులతో నిండి ఉంది.

**ప్రాంగణం మెరక చేసేందుకు అవకాశం ఉన్నా..**

యూనివర్సిటీ ఆవరణ 102 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. మచిలీపట్నం పోర్టులో డ్రెడ్జింగ్ చేసే మట్టితో యూనివర్సిటీ ప్రాంగణాన్ని మెరక చేసే ప్రతిపాదనను గతంలో చేశారు. కానీ వివిధ కారణాలతో ఆ ప్రతిపాదనను అమలు చేయకుండా నిలిపివేశారు. రూ.25 లక్షల అంచనాలతో ప్రాంగణాన్ని మెరక చేసేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిపాదన పెట్టారు. మట్టిని ఉచితంగానే ఇస్తామని, వాహనాలకు సంబంధించిన రవాణా చార్జీలు యూనివర్సిటీనే భరించాలని అధికారులు చెప్పారు. దీంతో యూనివర్సిటీ నుంచి నగదు ఇవ్వలేమని యూనివర్సిటీ అధికారులు తేల్చి చెప్పడంతో ఈ ప్రతిపాదనకు బ్రేక్ పడింది. యూనివర్సిటీ వద్ద నిధులు ఉన్నా, ప్రభుత్వమే మెరక పనులకు సంబంధించిన నిధులు విడుదల చేయాలని యూనివర్సిటీ అధికారులు పట్టుబట్టడంతో మెరక పనులు అంశం అటకెక్కింది.

**స్టేడియం సంగతేంటి?**

కృష్ణా యూనివర్సిటీ 2008లో ఏర్పాటు కాగా, ఆంధ్రా జాతీయ కళాశాలలో పదేళ్ల పాటు నడిపారు. 2019 జనవరిలో రుద్రవరంలో నిర్మాణం చేసిన నూతన భవనాల్లోకి యూనివర్సిటీని తరలించారు. గత ఏడేళ్లుగా యూనివర్సిటీ స్థాయి, అంతర్ యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలను విజయవాడ, తదితర ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. 2019, 2024 ఎన్నికల సమయంలో జిల్లాకు సంబంధించిన ఎన్నికల కౌంటింగ్ ఇక్కడే జరిగింది. రెండు సార్లు ఎన్నికలకు సంబంధించిన అత్యవసర నిధులతో అడ్మినిస్ట?ట్రటివ్ బ్లాక్ ఎదురుగా ఉన్న ప్రాంగణాన్ని కొంతమేర చదును చేశారు. అకడమిక్ బ్లాక్ ముందు, చుట్టుపక్కల చదును చేసే పనులు ఇంత వరకు చేయనేలేదు. దీంతో యూనివర్సిటీ ప్రాంగణంలో ముళ్లచెట్లు పెరిగిపోయాయి. వీటిని తొలగించే పనులు కూడా చేయకపోవడం గమనార్హం. ఇటీవల యూనివర్సిటీ ప్రాంగణంలో స్టేడియం నిర్మాణం చేసే అంశంపై కలెక్టర్ యూనివర్సిటీ అధికారులతో సమావేశం నిర్వహించి, ప్రతిపాదనలు పంపాలని చెప్పారని యూనివర్సిటీ అధికారులే చెబుతున్నారు. అయితే ఈ ప్రతిపాదనలు పంపారా లేదా అనే అంశంపై అనుమానాలు ఉన్నాయి. ఈ వేసవిలో యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న ముళ్ల పొదలను తొలగించి చదును చేస్తే, మచిలీపట్నం పోర్టులో డ్రెడ్జింగ్ ద్వారా వచ్చిన మట్టితో రానున్న రోజుల్లో మెరక చేసేందుకు అవకాశం ఉంటుంది.

**వ్యవసాయ పరిశోధనాక్షేత్రాన్ని గాలికొదిలేశారు..**

సముద్ర తీర ప్రాంతాల్లోని చౌడు శాతం అ?ధికంగా ఉన్న భూముల్లో సాగుకు అనుకూలమైన నూతన వరి వంగడాలను కనుగొనడంలో పేరొందిన మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా క్షేతం గత పాలకుల నిర్లక్ష్యానికి తన మనుగడను కోల్పోయింది. మచిలీపట్నం రాడార్ కేంద్రం సమీపంలో అన్ని హంగులతో 25 ఏళ్లకుపైగా కొనసాగిన మచిలీపట్నం వ్యవసాయ పరిశో?ధనా క్షేత్రానికి చెందిన 26 ఎకరాలను మచిలీపట్నం మెడికల్ కళాశాల నిర్మాణం కోసం తీసుకున్నారు. ఈ భూమికి బదులుగా మచిలీపట్నం మండలం రుద్రవరంలో కృష్ణా యూనివర్సిటీ పక్కనే 16.34 ఎకరాల భూమిని వ్యవసాయ పరిశోధనా క్షేత్రానికి కేటాయించారు. ఈ వ్యవసాయ క్షే త్రానికి భూమిని అధికారికంగా అప్పగించేందుకు పంపిన ఫైలు గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లోనే ఉండిపోయింది. భూమిని అధికారికంగా అప్పగించినట్లుగా ఉత్తర్వులు జారీ అయితేనే వ్యవసాయ క్షేత్రానికి ని?ధులు విడుదల కావడంతో పాటు, భవనాల నిర్మాణం ఇతరత్రా సౌకర్యాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

**కనీస సౌకర్యాలు కరువు**

మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా క్షేత్రానికి కేటాయించిన భూమికి సాగు నీటిని అందించేందుకు పంట కాల్వ, మురుగు బయటకు పోయేందుకు డ్రెయినేజీ పూర్తిస్థాయిలో లేవు. రుద్రవరం గ్రామ పరిధిలోని సాగు భూములకు సాగునీటిని అందించే కొత్తిమీరకోడు పంట కాల్వ నుంచి ఈ క్షేత్రంలోని భూముల వరకు గతంలో చిన్నపాటి పంట కాల్వను తవ్వారు. అయినా ఫలితం లేకుండా పోయింది. వ్యవసాయ పరిశో?ధనాక్షేత్రంలో భవనాల నిర్మాణం, గోడౌన్, చుట్టూ ప్రహరీ తదితర నిర్మాణాలు చేసేందుకు రూ.5.80 కోట్ల అంచనాలు రూపొందించి నివేదికను ప్రభుత్వానికి పంపారు. ఈ ఫైలు ఎక్కడుందో, ఎవ్వరికీ తెలియని పరిస్థితి. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన డీఆర్‌సీ, జిల్లాపరిషత, జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాల్లో పరిశోధనా క్షేత్రానికి నిధులు విడుదల చేయిస్తామని, సాగునీటి సౌకర్యం కోసం ప్రధాన పంట కాల్వ నుంచి ప్రత్యేక పైప్‌లైన్ వేస్తామని హామీలు ఇచ్చారు. ఈ ప్రతిపాదనలు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఈ వ్యవసాయ పరిశోధనా క్షేత్రం ఫైలుకు పట్టిన బూజును కూటమి ప్రభుత్వమైనా దులిపి నిధులు మంజూరు చేయాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు కోరుతున్నారు.

# సినిమా



## తీసేశారు.. చాలా బాధ అనిపించింది

ప్రముఖ నటుడు జగపతిబాబు తెలుగు చిత్ర పరిశ్రమలో తన సుదీర్ఘ ప్రయాణం, ఎదురైన అనుభవాలు, ఇతర భాషల సినీ రంగాలలో లభించే గౌరవం గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం తెలుగు, తమిళం, కన్నడ, హిందీ వంటి అన్ని భారతీయ భాషల్లో సినిమాలు చేస్తున్న జగపతిబాబు, తెలుగు పరిశ్రమలో తనకు లభిస్తున్న గౌరవం, పారితోషికం విషయంలో అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇతర భాషల పరిశ్రమల్లో తన పట్ల ఎక్కువ గౌరవంగా వ్యవహరిస్తారని, తెలుగులో మాత్రం "గర్కి ముర్గి దాల్ బరాబర్" (ఎక్కువ తేడా ఉండదు) అన్నట్లుగా చూస్తారని ఆయన అన్నారు. తన కెరీర్‌లో కష్టపడి నిర్ణయాలు తీసుకుని ఒక ఫేజ్‌కి చేరుకున్న తర్వాత కూడా తనను తేలికగా తీసుకోవడం సరైంది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. పారితోషికం కంటే గౌరవానికే తాను ఎక్కువ ప్రాధాన్యతనిస్తానని జగపతిబాబు స్పష్టం చేశారు. ఎవరు తనకు గౌరవం ఇస్తారో వారితోనే పనిచేస్తానని, అది చిన్న సినిమా అయినా, రెమ్యూనరేషన్ లేకపోయినా, భారీ రెమ్యూనరేషన్ అయినా పర్వాలేదని తెలిపారు.

గతంలో దాసరి నారాయణరావు, కృష్ణంరాజు వంటి మహానుభావులు అనుసరించినట్లుగానే, తన సొంత ఖర్చులు కారు పెట్రోల్, మినరల్ వాటర్, సహాయకుల ఖర్చులు నిర్మాతలపై భారం వేయకుండా తానే చూసుకునే విధానాన్ని తాను దశాబ్దాలుగా పాటిస్తున్నానని జగపతిబాబు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఒక ప్రముఖ నిర్మాత సి. కళ్యాణ్ సైతం తన ఇంటర్వ్యూలో ప్రస్తావించారని తెలిపారు. రాజమండ్రిలో షూటింగ్ కోసం వెళ్లినప్పుడు, తన ఫ్యామిలీతో కలిసి వచ్చినందుకు గాను తన వసతి, ప్రయాణ ఖర్చులను నిర్మాతకు స్వయంగా అందజేయడం ఆ నిర్మాతను ఆశ్చర్యపరిచిందని జగపతిబాబు వివరించారు. అలాంటి చిన్న విషయాలు నిర్మాతకు ఎంతో సంతోషాన్నిస్తాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఒకసారి విదేశీ షూటింగ్ వాయిదా పడినప్పుడు, రద్దు చేసుకున్న టికెట్ల వల్ల సుమారు 15 లక్షల రూపాయలు నష్టపోగా, వాటిని నిర్మాతను అడగకుండా స్వయంగా భరించానని జగపతిబాబు చెప్పారు. సినిమా విజయం ముఖ్యం కాబట్టి, అలాంటి చిన్న ఖర్చులను తాను పట్టించుకోనని ఆయన అన్నారు.గతంలో ఒక షూటింగ్ నిమిత్తం మాచర్ల తిరునాళ్ళకు హాజరైనప్పుడు, ప్రయాణ ఖర్చులు ఇచ్చినా తీసుకోకుండా కేవలం అభిమానులను కలవడం ద్వారానే సంతోషం పొందానని ఆయన జ్ఞాపకం చేసుకున్నారు. డబ్బు కన్నా సంబంధాలకు విలువ ఇచ్చే వ్యక్తిత్వం తనదని అప్పటి నుంచే ఉందని నొక్కి చెప్పారు. విలన్ పాత్రలకు మారిన తర్వాత పారితోషికం విషయంలో హీరోగా ఉన్నప్పుడు కంటే ఎక్కువ సంపాదిస్తున్నానని జగపతిబాబు తెలిపారు. హీరోగా కంటిన్యూస్ షెడ్యూల్స్ ఉండగా, విలన్ గా పర్ డే ప్రాతిపదికన పనిచేయడం వల్ల కొంత వ్యయప్రయాసలు ఉన్నా, మొత్తంగా ఎక్కువ ఆర్జిస్తున్నానని ఆయన వివరించారు. అయితే, పెద్ద బడ్జెట్ సినిమాల్లో తాను 3-4శాతం వాటా అడిగితే ఇవ్వడానికి వెనుకాడతారని, అది తనకు బాధ కలిగిస్తుందని తెలిపారు. ఇతరులు 10-20శాతం అడిగినా ఇస్తారని, తనను మాత్రం తక్కువకు వస్తాడని భావిస్తారని ఆయన వాపోయారు. ఏ కారణం లేకుండా ఒక సినిమా నుంచి తొలగించి, కనీసం సమాచారం కూడా ఇవ్వకపోవడం తనను ఎంతో బాధించిందని జగపతిబాబు తెలిపారు. ఇలాంటి అనుభవం మూడు, నాలుగు సార్లు జరిగిందని పేర్కొన్నారు. ప్రొడ్యూసర్‌గానీ, డైరెక్టర్‌గానీ వచ్చి "పరిస్థితి ఇది" అని చెప్పి ఉంటే, తానూ ఏదో ఒక సానుకూల కారణం చెప్పి వైదొలిగి ఉండేవాడినని, కానీ తన మేనేజర్‌కు ఫోన్ చేసి తొలగించామని చెప్పడం సరైన పద్ధతి కాదని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.



## లాభాలు తెలిస్తే అవాక్కవ్వాల్సిందే

జామకాయ, జామ ఆకులు అనేక శతాబ్దాలుగా సంప్రదాయ వైద్యంలో కీలకమైనవిగా పరిగణిస్తాయి.. వీటిలోని పోషకాలు.. ఆరోగ్యవంతంగా ఉండటంలో సహాయపడతాయి.. పేదవాడి ఆపిల్గా ప్రసిద్ధి చెందిన జామ.. మెక్సికో, మధ్య, దక్షిణ అమెరికా నుండి ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ఎండ వాతావరణంలో కూడా ఏడాది పొడవునా కాసే ఈ పండ్లు, ఆకులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. జామపండులో నారింజ పండులో ఉండే విటమిన్-సి నిల్వల కంటే నాలుగు రెట్లు అధికంగా ఉంటుందని చెబుతారు. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.జామకాయ గింజల్లో ఒమేగా-3, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు, పీచుపదార్థాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మినరల్స్, పొటాషియం, మెగ్నీషియం, కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, యాంటీఆక్సిడెంట్లు కూడా జామపండులో అధికంగా ఉంటాయి. జామపండు తినడం వల్ల జలుబు వస్తుందనే అపోహ ఉన్నప్పటికీ, దోరగా పండిన పండ్లు లేదా జలుబు చేసినప్పుడు గట్టి జామకాయ తినడం వల్ల జలుబు తగ్గుతుందని చెబుతారు.

జామ ఆకుల ఆరోగ్య ప్రయోజనాలు:

జామ ఆకులు కూడా జామపండు వలె అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. జామ ఆకులతో తయారు చేసిన టీ అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుంది:

మధుమేహం నియంత్రణ: జామ ఆకుల రసం తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. భోజనం తర్వాత జామ ఆకుల టీ తీసుకోవడం డయాబెటిస్ ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

గుండె ఆరోగ్యం: జామ ఆకుల్లోని యాంటీఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఇవి గుండెలో ఏర్పడే బ్లాక్‌లను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. శరీరంలోని వ్యర్థాలను తగ్గించి, అధిక రక్తపోటు నుండి రక్షిస్తాయి.

జీర్ణక్రియ మెరుగుదల: జామ ఆకుల టీ మలబద్ధకం, డయేరియా, అన్నం అరగకపోవడం, వాంతులు, విరోచనాలు వంటి జీర్ణ సమస్యలకు ఉపశమనం కలిగిస్తుంది. జామకాయలో తక్కువ కేలరీలు ఉండి, ఆకలిని తీర్చి, ఎక్కువ సేపు ఆకలి వేయకుండా చేస్తుంది.

బరువు తగ్గడం: జామ ఆకుల టీ త్వరగా ఆకలి వేయకుండా చేసి, అనవసరమైన ఆహారాన్ని తినకుండా నియంత్రిస్తుంది. తద్వారా బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

క్యాన్సర్ నివారణ: జామపండు, జామ ఆకుల్లో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయని చెబుతారు. ఇవి క్యాన్సర్ కణాల సంఖ్య పెరగకుండా నిరోధిస్తాయి. కొన్ని పరిశోధనల ప్రకారం, జామ ఆకుల రసం క్యాన్సర్‌పై మందుల కంటే నాలుగు రెట్లు అధిక ప్రభావం చూపుతుంది.

చర్మ ఆరోగ్యం: జామ ఆకులు చర్మానికి అనేక ప్రయోజనాలను కలిగిస్తాయి. మొటిమలు, మచ్చలు, కణుతులు, ముడతలను తగ్గించి చర్మాన్ని తేటగా, మెరుస్తూ ఉంచుతాయి.



జామ ఆకుల పేస్ట్‌ను ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మ రంధ్రాల్లోని ధూళి తొలగిపోయి చర్మం శుభ్రపడుతుంది. పొటాషియం, ఫోలిక్ యాసిడ్, ఐసోఫ్లేవనాయిడ్స్, గాలిక్ యాసిడ్, ఆస్కోర్బిక్ యాసిడ్, కెరోటినాయిడ్స్ వంటివి చర్మాన్ని ఇన్ఫెక్షన్ల నుండి కాపాడతాయి.

నోటి ఆరోగ్యం: జామ ఆకులను నమలడం లేదా టీ పుక్కిలించడం నోటి అల్సర్లు, నోటి దుర్వాసన, చిగుళ్ల ఇన్ఫెక్షన్‌లు, పంటి నొప్పి, పిప్పి పంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

ఇతర ప్రయోజనాలు: మహిళల్లో పీరియడ్స్ సమయంలో వచ్చే పొత్తి కడుపు నొప్పిని తగ్గించడానికి జామ ఆకుల టీ సహాయపడుతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యలకు కూడా ఇవి మేలు చేస్తాయి.

జామ ఆకుల టీ తయారీ:

నాలుగు జామ ఆకులను శుభ్రంగా కడిగి, పది నిమిషాల పాటు నీటిలో ఉడికించి, ఆ నీటిని తాగాలి. ఇది తాగడానికి అంత రుచిగా లేకపోయినా, ఆరోగ్యానికి చాలా మంచిది.

జామ ఆకుల ఫేస్ ప్యాక్ తయారీ:

కొన్ని జామ ఆకులను శుభ్రంగా కడిగి, దంచి లేదా మిక్సీ పట్టి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేసి ఒక గంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే చర్మం మెరుస్తుంది. ప్రతి రెండు రోజులకు ఒకసారి ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయి.

ఇలా జామకాయ, జామ ఆకులను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు..

గమనిక: ఈ వార్తా కథనం కేవలం అవగాహన కోసం మాత్రమే.. ఏమైనా సమస్యలున్నా.. సందేహాలున్నా నేరుగా వైద్య నిపుణులను సంప్రదించండి..

## పూర్వీకుల టిఫిన్ ఇదే.. ఎండాకాలంలో జబర్దస్త్ ఫుడ్.



ఖాళీ కడుపుతో 15 రోజుల పాటు సోంపు నీళ్లు తాగితే ఏమవుతుందో తెలుసా..?

నేటి కాలంలో ఉరుకుల పరుగుల జీవితం, పని ఒత్తిడి వల్ల చాలా మంది ఇంటి భోజనానికి దూరమై బయటి ఆహారానికి బానిసలవుతున్నారు. చాలా మంది అదే బాటలో నడిచి తీవ్ర అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకున్నాను. రోజువారీ గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం నా జీవితంలో భాగమైపోయాయి. అయితే వీటన్నింటికీ వంటింట్లోనే ఒక అద్భుత పరిష్కారం దొరుకుతుంది. కేవలం 15 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన సోంపు నీళ్లు తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయి. వాటిని చూస్తే ఎవరైన ఆశ్చర్యపోతారు.జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలు

బయటి ఆహారం తినడం వల్ల మొదట్లో రుచిగా అనిపించినా, క్రమంగా శరీరం కొన్ని సంకేతాలు ఇస్తుంది.

జీర్ణ వ్యవస్థ అస్తవ్యస్తం: తిన్న ఆహారం అరగకపోవడం, ఎప్పుడూ కడుపు నిండుగా, అసౌకర్యంగా అనిపించడం.

అలసట -- నీరసం: రక్తంలో టాక్సిన్స్ పెరిగిపోవడం వల్ల చిన్న పనికే తీవ్రమైన అలసట రావడం, ఉదయం నిద్రలేవగానే ఉత్సాహం లేకపోవడం వంటివి జరుగుతాయి.

అధిక బరువు ఆందోళన: నూనె పదార్థాల వల్ల పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయి, బరువు విపరీతంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి.

చర్మంపై ప్రభావం: ముఖంపై మొటిమలు రావడం, చర్మం కాంతిని కోల్పోయి నిర్జీవంగా తయారవ్వడం మానసికంగా కృంగదీస్తాయి.

అద్భుతమైన 15 రోజుల ప్రయాణం.. సోంపు నీటి మ్యాజిక్

జీర్ణక్రియలో సరికొత్త మార్పు

సోంపు గింజల్లో ఉండే సహజ సిద్ధమైన నూనెలు జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తాయి. నేను సోంపు నీళ్లు తాగడం మొదలుపెట్టిన 3-4 రోజుల్లోనే మలబద్ధకం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. ఇది కడుపులోని మంటను తగ్గించి, ఎసిడిటీ రాకుండా అడ్డుకుంటుంది. దీంతో కడుపు చాలా తేలికగా, హాయిగా ఉంటుంది.

సహజ సిద్ధమైన బరువు తగ్గింపు

బరువు తగ్గాలనుకునే వారికి సోంపు నీరు ఒక వరప్రసాదం. ఇది శరీరంలోని మెటబాలిజం రేటును పెంచుతుంది. నేను గమనించిన విషయం ఏంటంటే, సోంపు నీరు తాగడం వల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీనివల్ల అనవసరమైన స్నాక్స్ తినాలనే కోరిక తగ్గుతుంది. శరీరంలోని అదనపు కొవ్వు కరిగి, బరువు తగ్గడంలో ఇది నాకు కీలక పాత్ర పోషిస్తుంది.

డిటాక్స్ డ్రింక్‌గా సోంపు నీరు

సోంపు నీరు ఒక అద్భుతమైన డిటాక్స్ డ్రింక్‌లా పనిచేస్తుంది. ఇది మూత్ర విసర్జనను క్రమబద్ధం చేసి, రక్తంలోని మలినాలను, శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపిస్తుంది. దీనివల్ల నాలో ఉన్న పాత నీరసం పోయి, రోజంతా ఎంతో యాక్టివ్‌గా ఉండగలుగుతున్నాను.

చర్మ సౌందర్యం మెరుగుపడింది

సోంపులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్-సి చర్మానికి మంచి పోషణను అందిస్తాయి. నేను 15 రోజుల తర్వాత అద్దంలో చూసుకున్నప్పుడు నా చర్మంలో ఒక రకమైన మెరుపు కనిపించింది. రక్తం శుద్ధి అవ్వడం వల్ల మొటిమల సమస్య కూడా తగ్గుతుంది.

సోంపు నీళ్లు ఎలా తయారు చేసుకోవాలి?

ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ సోంపు గింజలను రాత్రంతా నానబెట్టండి.

మరుసటి రోజు ఉదయం ఆ నీటిని మరిగించి లేదా అలాగే వడకట్టుకుని ఖాళీ కడుపుతో సేవించండి.

ఆరోగ్యమే మహాభాగ్యం అనేది కేవలం సామెత కాదు, అది ఒక వాస్తవం. బయటి ఆహారం వల్ల మనం కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి పొందడానికి ఇటువంటి చిన్న చిన్న ఇంటి చిట్కాలు ఎంతో మేలు చేస్తాయి. 15 రోజుల క్రితం నేను తీసుకున్న ఆ ఒక్క నిర్ణయం, ఈరోజు నన్ను ఎంతో ఉత్సాహంగా ఉంచింది. మీరు కూడా ఇలాంటి సమస్యలతో బాధపడుతుంటే, ఈరోజే మీ సోంపు నీటి ప్రయాణాన్ని ప్రారంభించండి.

## కూల్‌డ్రింక్‌తో చిప్స్ కలిపి తినే అలవాటు మీకూ ఉందా?

వేసవిలో ఉష్ణోగ్రతను తట్టుకోవడానికి చల్లని పానీయాల వైపు ఎక్కువగా ఆకర్షితులవుంటాం. మార్కెట్లో రకరకాల చల్లని పానీయాలు అందుబాటులో ఉంటాయి. కూల్ డ్రింక్స్ తాగుతూ చిప్స్ తినడం కొంతమందికి మహా ఇష్టం. ఇది కొందరికి సర్వసాధారణమైన అలవాటు. కానీ ఆరోగ్య నిపుణుల ప్రకారం ఈ ఆహార కలయిక అంత మంచిది కాదు. ఇది శరీరానికి హానికరమని నిపుణులు అంటున్నారు. మీకు కూడా ఈ అలవాటు ఉంటే చల్లని పానీయాలతో చిప్స్ తినడం వెంటనే మానుకోండి. దీనివల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో ఇక్కడ తెలుసుకుందాం..చల్లని పానీయంతో చిప్స్ ఎందుకు తినకూడదు?

చల్లని పానీయాలలో చక్కెర అధికంగా ఉంటుంది. కొన్నింటిలో కెఫీన్ కూడా ఉంటుంది. ఇది తాత్కాలికంగా శరీర దాహాన్ని తీర్చినప్పటికీ, వాస్తవానికి శరీరాన్ని నిర్జలీకరణానికి గురి చేస్తుంది. వేసవిలో శరీరానికి అవసరమైన నీటి కొరత బలహీనత, తల తిరగడం, శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో సమస్యలకు కారణమవుతుంది.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.

## జర్నలిస్టులు కావలెను

క్రైం కౌంటర్ తెలుగు దినపత్రిక గత 15 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన క్రైం కౌంటర్ తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు ఆసక్తి, అనుభవం కలిగిన జర్నలిస్టులు కావలెను.

APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

క్రిష్ణా | సంపుటి : 02 సంచిక : 161 మంగళవారం 05- 05 - 2026 పేజిలు : 4 వెల. 2

## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



**ఏలూరు జిల్లా ముదినేపల్లి:::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి :::** అమ్మవారి అనుగ్రహంతో అమరావతి అభివృద్ధికొసం రాజ్యశ్యామల యాగం నిర్వహించామన్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్ ముదినేపల్లిలోని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబులవైష్ణవి,డాక్టర్ మనోజ్ స్వగృహంలో రాజధాని నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలని,అన్న ఎన్.టీ.అర్. ఆశయాలను స్ఫూర్తి గా తీసుకొని ప్రతి ఒక్కరికీ కూడు,గుడ్డ,ఇళ్లు ఉండాలని,ప్రతి కుటుంబానికి ఉద్యోగ,ఉపాధి ద్వారా గౌరవంగా ఉన్నతముగా జీవించాలనే సంకల్పంతో చంద్రన్న వడి,వడిగా అడుగులువేస్తూ అందరి సుఖ,సంతోషాలకోసం కష్టపడుతూ,అలుపెరుగని అవిశ్రాంత నాయకుడై ముందుండి,ప్రజాస్వామ్య బద్దంగా ప్రజా శ్రేయస్సు కోసం పోలవరం,పట్టిసీమలు ద్వారా త్రాగునీరు అందించాలనే లక్ష్యం తోనూ రాజధాని నిర్మాణం చేస్తూ,రోడ్ల నిర్మాణం చేస్తూ,పలు,పలు కంపెనీలను తీసుకువస్తూన్న చంద్రన్న,లోకేష్,పవనన్న,మోడీ లతోనే ఎన్.డీ.ఏ.కూటమి ద్వారానే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని,భగవంతుని ఆశీస్సులు కూడావుండాలని,అమ్మల గన్న అమ్మ జగన్మాత రాజ్యశ్యామల దేవి అనుగ్రహ,కృపా కటాక్షాలు అందించాలనే సంకల్పంతో రాజ్యశ్యామల మహాయాగం నిర్వహించామని, ఇప్పటి దాకా సీ.అర్.డీ.ఏ.కి క్యూ.అర్.కోడ్ ద్వారా రాజధాని నిర్మాణం లో భాగస్వాములు ఐన ప్రతి ఒక్కరికి కాళ్ళు కడిగి పూల దండతో ఘనంగా సత్కరించి,దుస్సాలువా లు తో సన్మానం చేస్తున్నామని, మన రాజధాని,మన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ విరాళాలు సీ.అర్.డీ.ఏ.కి అందించి మన రాష్ట్రాభివృద్ధికి అందరూ కలసి రావాలని మీ ఆడపడచుగా మిమ్ములను కోరుకుంటున్నానని అభివృద్ధి చెందిన మన ఆంధ్రరాష్ట్రం లోని యువత బంగారు భవిష్యత్తు కోసం,మన రాజధాని మన భాద్యత గా ముందుకు రావాలని ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలందరిని, ప్రతి ఒక్కరిని పేరు,పేరునా కోరుతున్నామన్నారు

## పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం చరిత్రాత్మకం: కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ

**క్రైం కౌంటర్ న్యూస్ మే 04:** పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ ఆధిక్యం కనబర్చడంపై విజయవాడలో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలకు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ స్వీట్లు తినిపించి సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకోగా.. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం చరిత్రాత్మకమన్నారు. అక్కడ కమ్యూనిస్టుల పాలనలో బీజేపీ నేతలపై దాడులు జరిగాయని విమర్శించారు. 2011లో ఒక్క ఎమ్మెల్యే లేకపోయినా.. 2021లో 70 స్థానాల్లో బీజేపీ విజయం సాధించిందని కేంద్ర మంత్రి గుర్తుచేశారు. ఇప్పుడు దాదాపు రెండు వందల స్థానాల్లో బీజేపీ విజయం దిశగా దూసుకెళ్తోందన్నారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ.. అరాచకాలు, విధ్వంసకర ధోరణికి పాల్పడ్డారని, దేశ హితానికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నారని విమర్శించారు. బంగ్లాదేశ్ చొరబాటుదారుల వల్లే మమత గెలుస్తూ వచ్చారని అన్నారు. కేంద్రం నుంచి వచ్చే పథకాలు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కేవలం సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి, రాష్ట్ర ప్రయోజనాల కన్నా తన స్వార్థం చూసుకున్నారని మమతా బెనర్జీపై కేంద్ర మంత్రి మండిపడ్డారు.

పోలింగ్ రోజు కూడా అనేక దాడులు చేయించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారని కేంద్ర మంత్రి తెలిపారు. వీటిని అధిగమించి అక్కడి ప్రజలు మమత కుట్రలను తిప్పి కొట్టారన్నారు. బీజేపీపై నమ్మకంతో దాదాపు 200 స్థానాల్లో విజయం కట్టబెట్టారన్నారు. పశ్చిమ బెంగాల్‌లో చొరబాట్లను మమతా ప్రోత్సహించడం వల్లే గెలిచారంటూ తాము చెప్పిన మాటలే ఇప్పుడు నిజమని తేలాయన్నారు. బీజేపీ అక్కడ అధికారంలోకి వచ్చేందుకు ఎన్నో సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తూనే ఉందన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సొంత రాష్ట్రం వెస్ట్ బెంగాల్‌లో బీజేపీ జెండా రెపరెపలాటడటం ఆనందంగా ఉందన్నారు. దేశంలో



ప్రజలకు ఒకే చట్టం, ఒకే జాతీయ పతాకం ఉండాలని 1951లో ఇదే వెస్ట్ బెంగాల్‌లో ఆయన ఉద్యమం చేశారని గుర్తుచేశారు.

పార్టీ ఆవిర్భావం, శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సమయంలో వెస్ట్ బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించడం గొప్ప విషయమని శ్రీనివాస వర్మ అన్నారు. భవిష్యత్తులో పశ్చిమ బెంగాల్ అభివృద్ధిలో దూసుకుపోతుందని స్పష్టం చేశారు. కేరళంలో బీజేపీ రెండు స్థానాలతో అసెంబ్లీలోకి అడుగు పెట్టబోతోందన్నారు. తమిళనాడులో స్టాలిన్ పార్టీ కూడా ఓటమి దిశగా పయనిస్తోందన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన వారికి ప్రజలు బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు. డీలిమిటేషన్ వల్ల అన్యాయం జరుగుతుందని ప్రచారం చేసిన వారిని ప్రజలే ఓడించారన్నారు. బీజేపీకి విజయాన్ని అందించిన ప్రధాని మోదీ, అమిత్ షా, ఇతర నేతలు, కార్యకర్తలకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఫలితాలే నిదర్శనం: పీవీఎన్ మాధవ్



**క్రైం కౌంటర్ న్యూస్ మే 04:** ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలే స్పష్టమైన నిదర్శనమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. 'వికసిత్ భారత్' లక్ష్యంతో దేశం ముందుకు సాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, నితిన్ నబిన్ నాయకత్వంపై ప్రజలకు గట్టి నమ్మకం ఉందని వెల్లడించారు. బీజేపీ విజయానికి కృషి చేసిన ప్రతీ నాయకుడు, కార్యకర్తకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.అస్సాం, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ లభించిందని.. తమిళనాడులో హంగ్ ప్రభుత్వం ఏర్పడే అవకాశం ఉందని మాధవ్ అన్నారు. తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో కూడా బీజేపీ ఓటు శాతంలో గణనీయమైన పెరుగుదల నమోదు అయ్యిందన్నారు. అభివృద్ధి, జాతీయ భద్రత, పారదర్శక పాలనకు ప్రజలు పూర్తి మద్దతు ఇచ్చారన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, డిజిటల్ పురోగతికి దేశవ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయన్నారు. యువత, మహిళలు, రైతులు, మధ్యతరగతి మద్దతే విజయానికి కీలకంగా మారిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి కృషి.. నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామన్నారు. దేశాభివృద్ధి కోసం అందరూ ఏకమై ముందుకు రావాలని మాధవ్ పిలుపునిచ్చారు.

## ముదినేపల్లిలో బిజెపి సంబరాలు:



**ఏలూరు జిల్లాముదినేపల్లి:::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** :ముదినేపల్లిలో బిజెపి సంబరాలు:::::వెస్ట్ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి లలో బి.జే.పీ.పార్టీ అభ్యర్థులు అఖండ విజయాన్ని సాధించినందున కైకలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆదేశానుసారం బిజెపి పార్టీ ఏలూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ అధ్యక్షతన,కైకలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్,ముదినేపల్లి మండల బి.జే.పీ.పార్టీ మండలాధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి ఆధ్వర్యంలో ముదినేపల్లి చోరస్తా సెంటర్లో టపాసులు కాల్చి, కేకు కటుచేసి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కైకలూరు మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు సమయం ఏసుబాబు,నీలం,రెడ్డి నాగలక్ష్మి,ఏలూరు జిల్లా బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బివివి నరసింహారావు, నాగమల్లేశ్వరరావు ,మీసాల సత్యనారాయణ,ఒత్తుమిల్లి ప్రసాద్,మొవ్వా ఫణింద్ర, బండి దివాకర్,పెరుమాళ్ళ రమేష్,ఎర్రం శెట్టి శ్రీనివాస్, మండల బి.జే.పీ.పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

## మరో మూడేళ్లు విద్యార్థులకు రాగిజావా పంపిణీ.. మంత్రి లోకేశ్ సమక్షంలో ఎంవోయూ

**క్రైం కౌంటర్ న్యూస్ మే 04:** ఏపీ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మరో మూడేళ్ల పాటు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్‌తో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026-29 కాలానికి ఈ కార్యక్రమం కొనసాగనుంది. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు సన్నబియ్యంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తోంది. మెనూలో మార్పులు చేసి ఎక్కువ మంది విద్యార్థులకు రుచికరమైన, శుచిగా భోజనం అందించేందుకు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక పర్యవేక్షణ వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ సహకారంతో రాగిజావ పంపిణీ కార్యక్రమం మార్చి 2023లో ప్రారంభమైంది. ఈ ఏడాది ఏప్రిల్‌తో కాలపరిమితి



ముగిసింది. విద్యార్థులకు అదనపు పోషకాహారం అందించే ఉద్దేశంతో మరో మూడేళ్లు కొనసాగించాలని విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది.

# తమిళనాడు సీఎం స్టాలిన్‌నే ఓడించాడు..

**క్రైం కౌంటర్ న్యూస్ మే 04:** తమిళనాడులో విజిల్ మోత మోగిపోతోంది. ఇది మామూలు విజయం కాదు. ఐదు దశాబ్దాల సాంప్రదాయ రాజకీయాలను చీల్చుకుంటూ.. రెండేళ్లలోనే ప్రభంజనం సృష్టించారు టీవీకే అధినేత విజయ్. తమిళగడ్డపై 49 ఏళ్ల తర్వాత ఓ కొత్త పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. డీఎంకే, అన్నాడీఎంకేల కోటలను బద్దలుకొడుతూ.. దళపతి విజయ్, తమిళగ వెట్రి కళగం సంచలన విజయం సాధించింది. ఆయన చెప్పినట్లే ప్రత్యర్థుల కంచుకోటల్లో తన పార్టీ జెండాను పాతారు. ముఖ్యంగా టీవీకే అధికార డీఎంకేను కోలుకోలేని దెబ్బ కొట్టింది. అదే సమయంలో అన్నాడీఎంకే, బీజేపీ కలిసిన కూటమిని కూడా వెనక్కి నెట్టింది. టోటల్‌గా ఐదు దశాబ్దాల సంప్రదాయాన్ని కాదని.. విజయ్ ప్రభంజనాన్ని సృష్టించారు. అయితే.. ఈ ఎన్నికల్లో సీఎం స్టాలిన్ సహా.. పలువురు మంత్రులు ఘోర పరాజయం చవిచూశారు. కొళత్తూరులో స్టాలిన్ ఓటిమిపాలయ్యారు. స్టాలిన్ పోటీ చేస్తున్న కొలత్తూరులో టీవీకే పార్టీ అభ్యర్థి వీఎస్ బాబు విజయం సాధించారు. స్టాలిన్‌పై 9వేల ఓట్ల మెజార్టీతో వి. ఎస్ బాబు గెలిచారు. అంతకుముందు స్టాలిన్ కొళత్తూర్‌లో మూడు సార్లు వరుసగా గెలుపొందారు.

వీఎస్ బాబు ఎవరంటే.. ఉత్తర చెన్నైలోని అత్యంత కీలకమైన నియోజకవర్గం కొలత్తూరులో, తమిళగ వెట్రి కజగం తరపున పోటీ చేసిన వి.ఎస్. బాబు, ప్రస్తుత



ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎం.కె. స్టాలిన్‌పై విజయం సాధించారు. ఈ గెలుపుతో ఆయన తమిళనాడు వ్యాప్తంగా విశేష ఆదరణ పొందిన వ్యక్తిగా మారారు. వి.ఎస్. బాబు ద్రవిడ మున్నేట్ర కజగంలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2006 అసెంబ్లీ ఎన్నికలలో, ఆయన పురసవాక్కం నియోజకవర్గం నుండి డీఎంకే టికెట్‌పై పోటీ చేసి గెలుపొందారు. ఆయన డీఎంకేలో ఉత్తర చెన్నై జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేశారు.

డిఎంకె నుండి ఏఐఏడిఎంకెకు మార్పు డీఎంకేలోని కొన్ని అంతర్గత పార్టీ విభేదాల కారణంగా, ఆయన పార్టీని వీడి, అప్పటి ముఖ్యమంత్రి జయలలిత సమక్షంలో ఏఐఏడీఎంకేలో చేరారు. ఏఐఏడీఎంకేలో ఉత్తర చెన్నై జిల్లా కార్యదర్శిగా కూడా పనిచేస్తూ, ఆయన ఆ పార్టీలో ఒక ప్రభావవంతమైన నాయకుడిగా ఎదిగారు.జయలలిత మరణానంతరం, ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి పనితీరు, నాయకత్వ శైలి పట్ల ఆయన అసంతృప్తి చెందారు. పళనిస్వామికి నాయకత్వ లక్షణాలు లేవని బహిరంగంగా విమర్శిస్తూ, ఆయన 2026 ఫిబ్రవరిలో ఏఐఏడీఎంకే నుండి వైదొలిగి, అధికారికంగా విజయ్ టీవీకేలో చేరారు. పార్టీలో చేరిన కొద్ది కాలంలోనే, టీవీకే నాయకత్వం ఆయనకు రాష్ట్ర ప్రచార కార్యదర్శి కీలక బాధ్యతను అప్పగించింది. తదనంతరం, 2026 అసెంబ్లీ ఎన్నికలకు, డీఎంకేకు బలమైన కంచుకోటగా విస్తృతంగా పరిగణించబడే కొలత్తూరు నియోజకవర్గంలో ఎంకే స్టాలిన్‌కు ప్రత్యక్ష ప్రత్యర్థిగా వి.ఎస్. బాబును బరిలోకి దింపారు. వ్యక్తిగత -- ఆస్తి వివరాలు నామినేషన్ పత్రాలు దాఖలు చేసే సమయంలో ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ ప్రకారం, 75 ఏళ్ల వి.ఎస్. బాబు 8వ తరగతి వరకు చదువుకున్నారు. ఆయన మొత్తం ఆస్తుల విలువ సుమారు ?3.7 కోట్లు. ఇందులో ?37.1 లక్షల విలువైన చరాస్తులు, సుమారు ?3.3 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. ఈ ఎన్నికల్లో వి.ఎస్. బాబు, ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్‌పై పోటీ చేసి, స్వయంగా ప్రస్తుత ముఖ్యమంత్రినే ఓడించి విజయం సాధించారు.



# చంద్రబోస్ సోదరుడి మృతి

క్రైం కౌంటర్ న్యూస్ మే 04: ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్ అన్న రాజేందర్ ఆదివారం ఏపీలోని అన్నమయ్య జిల్లా కలికిరిలో నడిరోడ్డుపై కుప్పకూలి మృతి చెందారు. తెలంగాణలోని వరంగల్ జిల్లాకు చెందిన రాజేందర్ ఆర్టీసీలో పనిచేస్తూ హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. రెండురోజుల క్రితం ఆయన బెంగళూరు, మదనపల్లె ప్రాంతాల్లోని స్థలాలను పరిశీలించేందుకు వెళ్లారు. అనంతరం తన స్నేహితుడు శ్రీనివాసులరెడ్డిని కలిసేందుకు కలికిరికి వచ్చారు. అప్పటికే ఆయన హైదరాబాద్‌కు వెళ్లడంతో తాను తిరిగి వచ్చేవరకు తన ఇంట్లో ఉండమని సూచించారు. దీంతో రాజేందర్ కలకడ రోడ్డు సత్యాలేఔట్‌లోని శ్రీనివాసులరెడ్డి నివాసంలో బస చేశారు. కాగా ఆదివారం ఉదయం 7.30 గంటలకు ఛాతీలో నొప్పి వస్తోందని రాజేందర్ సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లారు. ఆయన్ను పరీక్షించిన వైద్యుడు ఈసీజీ తీసి అంతా బాగానే ఉందని, మరోసారి ఎక్కడైనా చెకప్ చేయించుకోమని సలహా ఇచ్చారు. దీంతో అక్కడి నుంచి కలికిరి గాంధీ చౌరస్తా ఎస్బీఐ సమీపంలోని ఒక హోటల్‌లో టిఫిన్ తిన్న రాజేందర్ రోడ్డు పైకి వచ్చి ఉన్నట్టుండి కుప్పకూలి మృతి చెందారు. పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించి హైదరాబాద్‌లోని మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. చెన్నైలోని సమీప బంధువు ముందుగా స్పందించి మృతదేహాన్ని హైదరాబాద్‌కు తరలించారు. కాగా రాజేందర్‌కు కర్ణాటకలోని చింతామణిలోనూ, మరి కొందరు స్నేహితులతోనూ ఆర్థిక వివాదాలున్నాయని.. ఈ నేపథ్యంలో ఆయన మృతిపై తమకు అనుమానాలు ఉన్నట్లు హైదరాబాద్‌లోని ఆయన సన్నిహితులు పేర్కొన్నారు. తన సోదరుడి మృతి వార్త తెలియడంతో అమెరికాలో ఉన్న చంద్రబోస్ వెంటనే హైదరాబాద్‌కు బయలుదేరారని, సోమవారం రాత్రికి చేరుకుంటారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# ఈదురుగాలుల బీభత్సం

**జిల్లాలో పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం, ఎలమంచిలి, రాంబిల్లి, నాతవరం మండలాల్లో ఆదివారం ఉదయం భారీగా ఈదురుగాలులు వీచాయి. వర్షం మోస్తరుగా పడినప్పటికీ సుమారు గంటపాటు వీచిన గాలులధాటికి పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కొన్నిచోట్ల విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. రహదారులపై చెట్లు పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.**

క్రైం కౌంటర్ న్యూస్ మే 04: ఎలమంచిలి, 'పేట నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో కూలిన చెట్లు, విద్యుత్ స్తంభాలుఎలమంచిలి, మే 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఆదివారం ఉదయం పెనుగాలులతో మోస్తరు వర్షం కురిసింది. గాలుల కారణంగా పలుచోట్ల ఫ్లెక్సీలు, హోర్డింగులు, చెట్లు నేలకొరిగాయి. జలాలు వీధిలో భారీ వృక్షం కూలి విద్యుత్ వైర్లపై పడింది. అధికారులు ముందు జాగ్రత్త చర్యగా వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అగ్నిమాపక, మునిసిపల్ సిబ్బంది వచ్చి విద్యుత్ వైర్లపై పడిపోయిన చెట్టును తొలగించారు. ఈపీడీసీఎల్ సిబ్బంది విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. అనంతరం ఆకాశం మేఘావృతమై వుండడంతో సాయంత్రం వరకు వాతావరణం చల్లగానే వుంది.

నర్సీపట్నం- తుని రహదారిపై కూలిన చెట్లు

మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం ఈదురుగాలులతో వర్షం కురిసింది. నర్సీపట్నం- తుని మార్గంలో గన్నవరంమెట్ట, మన్యపురట్ల మధ్య ఆర్అండ్‌బీ రహదారిపై రెండు చెట్లు కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గన్నవరంమెట్ట వద్ద ఒక చెట్టు ఆటోపై పడడంతో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. నాతవరం ఎస్ఐ తారకేశ్వరరావు, పోలీసు సిబ్బందితో చెట్లు కూలిన ప్రాంతానికి చేరుకొని రంపాలతో కోయించి తొలగించారు. కాగా ఈదురుగాలులకు జీడిమామిడి చెట్ల కొమ్మలు విరిగాయి.

ఇంటిపై కూలిన తాటిచెట్టు, విద్యుత్ స్తంభం

మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం ఈదురు గాలులతో వర్షం కురిసింది. వాడనర్సాపురంలో తాటిచెట్లు విరిగి విద్యుత్ స్తంభంపై పడడంతో ఇదికూడా విరిగి పక్కనే వున్న కొమ్మోజు సన్యాసిరావు ఇంటిపై పడ్డాయి. దీంతో రేకులతో నిర్మించిన ఇంటి పైకప్పు దెబ్బతిన్నది. కాగా వర్షం కారణంగా సాయంత్రం వరకు వాతావరణం చల్లగా వుండడంతో ప్రజలు ఉపశమనం చెందారు.

నక్కపల్లి మండలంలో..

మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం ఏడు నుంచి ఎనిమిది గంటల వరకు ఈదురుగాలులు వీచాయి. ఈ సమయంలో సీతంపాలెం, నక్కపల్లి, రాజయ్యపేట, ఉపమాక, పెదదొడ్డిగల్లు, కాగిత, రేబాక, తిరుపతిపాలెం, జి.జగన్నాథపురం, ముకుందరాజుపేట, దోసలపాడు గ్రామాల్లో మోస్తరు వర్షం కురిసింది. కొన్నిచోట్ల విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు విరిగిపడడంతో ఉదయం 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచింది.



# కుప్పకూలిన శ్లాబు

**కార్మికుడి దుర్మరణం..మరో ముగ్గురికి గాయాలు**

**పాత శ్లాబును ఎత్తు పెంచేందుకు ప్రయత్నిస్తుండగా ప్రమాదం**



క్రైం కౌంటర్ న్యూస్ మే 04: పాత శ్లాబు ఎత్తు పెంచేందుకు చేసిన ప్రయత్నం బెడిసికొట్టి కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఓ కార్మికుడు మృతిచెందగా మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు...విశాఖ జిల్లా పెదగంట్యాడ మండలం విక్ష?సనగర్ మెయిన్ రోడ్డు పక్కన నవీన్‌కుమార్‌కు ఓ పాత షాపు ఉంది. సుమారు 13 అడుగుల పొడవు 12 అడుగుల వెడల్పున్న ఈ షాపు శ్లాబు ఎత్తు పెంచేందుకు ఆరుగురు కూలీలను నియమించారు. వారు ఆదివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో 12 జాకీలతో శ్లాబును పైకి ఎత్తే ప్రయత్నంచేశారు. ఈ నేపథ్యంలో శ్లాబు రెండు ముక్కలుగా విరిగిపోయి ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో తిమ్మల నాగేశ్వరరావు (38) మృతిచెందగా, సొంగల ప్రసాదరావు, నారాయణరావు, సత్యనారాయణ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మరో ఇద్దరు కార్మికులు రాజు, నారాయణ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. శకలాల్లో చిక్కుకున్న కార్మికుడి మృతదేహాన్ని బయటకు తీసేందుకు పోలీసులు, విపత్తుల నిర్వహణ శాఖ సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. న్యూపోర్టు పోలీసులు గంగవరం పోర్టు నుంచి క్రేన్‌ను రప్పించి, శ్లాబును పైకి లేపి మృతదేహాన్ని బయటకు తీసి, పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. న్యూపోర్టు సీఐ టి.కామేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు.

# స్వచ్ఛ రథం' సూపర్ హిట్

**పంచాయతీల్లో భారీగా ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ**

**ఏప్రిల్‌లో 1866 టన్నులు.. బదులుగా గ్రామీణులకు 3.3 కోట్ల విలువైన నిత్యావసర వస్తువుల పంపిణీ**

**రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సిద్ధమైన వాహనాలు**



క్రైం కౌంటర్ న్యూస్ మే 04: రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో 'స్వచ్ఛ రథం' దూసుకుపోతోంది. గ్రామాల్లో ప్లాస్టిక్, ఇతర పొడి వ్యర్థాలను నిరోధించేందుకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ తీసుకొచ్చిన ఈ పథకం సత్ఫలితాలనిస్తోంది. 'చెత్తతో సంపద' నినాదంతో ఒక్క ఏప్రిల్‌లోనే రాష్ట్రవ్యాప్తంగా 1866 టన్నుల వ్యర్థాలను సేకరించారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా మార్చి నెలాఖరుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో స్వచ్ఛ రథం వాహనాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ క్రమంలో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించిన మొదటి నెలలోనే రికార్డు స్థాయి ఫలితాలు నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణుల నుంచి మొత్తంగా 1866 టన్నుల పొడి చెత్తను సేకరించి.. దానికి బదులుగా రూ.3.31 కోట్ల విలువైన నిత్యావసర వస్తువులను అందించారు. ఏప్రిల్ 2న నిర్వహించిన స్కూల్ డే కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల నుంచి ఒక్కరోజే ఒక టన్ను పొడి చెత్తను సేకరించారు. పర్యావరణం పట్ల ప్రజల్లో, విద్యార్థుల్లో పెరుగుతున్న సామాజిక స్పృహకు ఇది నిదర్శనంగా నిలుస్తోంది.

అమల్లో పూర్తి పారదర్శకత

స్వచ్ఛ రథాలు క్షేత్రస్థాయిలో అద్భుత పనితీరు కనబరుస్తున్నాయి. సగటున ఒక్కో వాహనం ప్రతి రోజు 190 కిలోల పొడి చెత్తను సేకరిస్తూ, దానికి బదులుగా సుమారు రూ.3420 విలువైన వస్తువులను పంపిణీ చేస్తోంది. ఒక కేజీ పొడి చెత్తకు సగటున రూ.18 విలువ గల నిత్యావసర సరుకులు అందుతున్నాయి. ఈ లావాదేవీలలో పూర్తి పారదర్శకత పాటించేందుకు గానూ మార్కెట్ ధరల ప్రాతిపదికన పొడి చెత్త విలువను నిర్ణయించే అధికారాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారికి కల్పించారు. స్వచ్ఛ రథాలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా, మండల స్థాయిల్లో ప్రత్యేక పర్యవేక్షణ విభాగాలను ఏర్పాటు చేశారు. గ్రామస్థాయిలో పంచాయతీ అభివృద్ధి అధికారి నేతృత్వంలో స్వచ్ఛ రథం ప్రయోజనాలు, తద్వారా కలిగే లాభాలపై ఇంటింటికీ వెళ్లి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ 'స్వచ్ఛ రథం' కార్యక్రమం గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ, పర్యావరణాన్ని కాపాడుతూ.. గ్రామాలను 'స్వర్ణ గ్రామాలు-స్వచ్ఛ గ్రామాలు'గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తోంది. గతంలో అశాస్త్రీయంగా ఉన్న వ్యర్థాల నిర్వహణ పద్ధతులను ఈ కార్యక్రమం సమూలంగా మారుస్తోంది.



# ప్రశాంతంగా రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన

క్రైం కౌంటర్ న్యూస్ మే 04: పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పెదపేట రామాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన ప్రశాంతంగా జరిగింది. ఆదివారం ఉదయం ఏడు గంటల 14 నిమిషాలకు డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు, రమాదేవి దంపతులు భూమిపూజ చేశారు. ఆలయ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ కొన్ని దళిత సంఘాలు పిలుపు నివ్వడంతో...ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా 580 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. భూమిపూజ ప్రాంగణం లోపలికి వచ్చేవారిని మెటల్ డిటెక్టర్‌తో తనిఖీ చేసి పంపించారు. పూజల అనంతరం రఘురామ మాట్లాడుతూ 800 ఏళ్లు చెక్కు చెదరకుండా ఉండేందుకు కృష్ణ శిల్ప రాళ్లతో రామాలయం నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ, టీటీడీ మాజీ చైర్మన్ కనుమూరు బాపిరాజు తదితరులు పాల్గొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి బందోబస్తు పర్యవేక్షించారు.

150 మంది బైండోవర్

పెదపేట రామాలయ పునర్నిర్మాణ శంకుస్థాపన నేపథ్యంలో బహుజన సమాజ్ వాదీ పార్టీ(బీఎస్పీ) నేతలు రాష్ట్రం నలుమూలలు నుంచి ఆకివీడుకు బయలుదేరారు. అనంతపురం, చిత్తూరు, అల్లూరి సీతారామరాజు, అంబేడ్కర్ కోనసీమ, కృష్ణా తదితర జిల్లాల నుంచి రైళ్ల ద్వారా సుమారు మూడు వందల మంది ఆకివీడు చేరుకున్నారు. పెదపేటలోకి ఎవరూ వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఉండడంతో జాతీయ రహదారిపై జైభీమ్ అంటూ నిరసనలు చేపట్టారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. వీరిలో 150 మందిని బైండోవర్ చేసినట్టు ఆకివీడు ఎస్ఐ హనుమంతు నాగరాజు తెలిపారు. అలాగే వివిధ వాహనాల్లో వస్తున్న వారిని జిల్లాలోని పలుచోట్ల పోలీసులు అడ్డుకున్నారు.



# అనకాపల్లి నుంచి మరో రెండో కొత్త రైళ్లు

**తిరుపతి, షోలాపూర్‌లకు వీక్లీ ట్రైన్స్**

**8వ తేదీ అనకాపల్లి- తిరుపతి సర్వీసు ప్రారంభం**

**ఎంపీ సీఎం రమేశ్ వెల్లడి**

**అనకాపల్లి- చర్లపల్లి కొత్త వారంతపు రైలు సర్వీసు ప్రారంభం**

క్రైం కౌంటర్ న్యూస్ మే 04: అనకాపల్లి నుంచి తిరుపతి, మహారాష్ట్రలోని సోలాపూర్‌కు వారం రోజుల్లో ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి వస్తామని అనకాపల్లి ఎంపీ, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ అయిన సీఎం రమేశ్ ప్రకటించారు. అనకాపల్లి నుంచి తెలంగాణలోని చర్లపల్లి (సికింద్రాబాద్ శివారు) మధ్య ప్రవేశపెట్టిన వారాంతపు ప్రత్యేక రైలును (నంబరు 17046) ఆయన ఆదివారం సాయంత్రం ఒకటో నంబరు ప్లాట్‌ఫారం నుంచి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎంపీ రమేశ్ మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లా నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతికి నిత్యం వందలాది మంది వెళుతుంటారని, రైల్వే స్టాండింగ్ బోర్డు ఉన్నతాధికారులతో మాట్లాడి ఈ నెల 8వ తేదీ నుంచి వీక్లీ సర్వీసును అందుబాటులోకి వచ్చేలా కృషి చేసినట్టు చెప్పారు. అనకాపల్లి జిల్లాలో కొత్తగా పలు పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్‌తోపాటు కర్ణాటకలోని కలబుర్గి, మహారాష్ట్రలోని సోలాపూర్, చుట్టుపక్కల ప్రాంతాలకు రాకపోకల సాగించే వారికోసం అనకాపల్లి-సోలాపూర్ వీక్లీ ప్రత్యేక రైలు కూడా వారి రోజుల్లో అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో వున్న లక్ష్మీదేవిపేట ఫ్లైఓవర్ వంతెన పనులను త్వరలో పునరుద్ధరించేలా చర్యలు చేపట్టినట్టు ఆయన చెప్పారు. అంతకుముందు ఎంపీ, ఎమ్మెల్యే, తదితరులు ప్లాట్‌ఫారంపై ఉన్న అనకాపల్లి-చర్లపల్లి రైలు బోగీల్లోకి వెళ్లి పలువురు ప్రయాణికులు మాట్లాడారు. హైదరాబాద్ వెళ్లిరావడానికి ఈ రైలు ఎంతో సౌకర్యవంతంగా వుంటుందని పలువురు ప్రయాణికులు చెప్పారు. ఈ రైలులో సెకండ్ ఏసీ బోగీలు మూడు, థర్డ్ ఏసీ బోగీలు ఐదు, స్లీపర్ క్లాస్ బోగీలు 10, మహిళలు, దివ్యాంగులకు రెండు బోగీలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, కలెక్టర్ విజయకృష్ణన్, కార్పొరేషన్ల చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, బత్తుల తాతయ్యబాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఆర్డీవో షేక్ ఆయిషా, స్టేషన్ మేనేజర్ సచ్చి నివాస్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# జీడిపిక్కల ధర పతనం

**80 కిలోల బస్తాపై రూ.3 వేల వరకు తగ్గుదల**

**మార్చిలో రూ.13 వేలకు కొనుగోలు చేసిన వ్యాపారులు**

**ఇప్పుడు రూ.10 వేలకు పడిపోయిన ధరల**

**వ్యాపారులు సిండికేట్ అయ్యారని రైతుల ఆరోపణ**

**క్రైం కౌంటర్ న్యూస్ మే 04:** జీడి పిక్కల దిగుబడి బాగా తగ్గిపోయి తీవ్రనిరాశతో వున్నరైతులు.. ఇప్పుడు పిక్కల ధర తగ్గడంతో మరింత దిగులు చెందుతున్నారు. సుమారు నెలన్నర క్రితం బస్తా జీడిపిక్కల (80 కిలోలు) ధర రూ.13 వేల వరకు వుండగా, ఇప్పుడు పది రూపాయలకు పడిపోయింది.

జిల్లాలో దాదాపు అన్ని మండలాల్లో జీడిమామిడి తోటలు వున్నాయి. ఒకప్పుడు వరి, చెరకు సాగు చేసిన భూముల్లో సైతం ఇప్పుడు జీడిమామిడి సాగు చేస్తున్నారు. ఉద్యాన శాఖ అధికారుల లెక్కల ప్రకారం జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో ఈ తోటలు వున్నాయి. ఈ ఏడాది ఆరంభంలో పూత ఆశాజనకంగానే వచ్చినప్పటికీ పిందె వచ్చే సమయంలో తేనే మంచు ప్రభావంతో టీ దోమ ఉధృతి పెరిగి చాలా వరకు పూత మాడిపోయింది. దీంతో ఆశించిన దిగుబడి రాలేదు. మొదటి విడత కాపునకు సంబంధించి మార్చి నెలలో దిగుబడిరాగా.. వ్యాపారులు కిలో రూ.160 చొప్పున బస్తా (సుమారు 80 కిలోలు) జీడి పిక్కలను రూ.13 వేలకు కొనుగోలు చేశారు. దిగుబడి తగ్గినప్పటికీ.. ధర ఒకింత ఆశాజనకంగా వుండడంతో రైతులు ఊరట చెందారు. ఏప్రిల్‌లో కురిసిన వర్షాలతో రెండవ దఫా వచ్చిన పూతకు సంబంధించిన కాపు బాగుంది. దిగుబడి కూడా పెరిగింది. అయితే వ్యాపారులు సిండికేట్‌గా మారి ధర తగ్గించేశారు. ప్రస్తుం కిలో రూ.130 ధరకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. దీంతో బస్తాకు సుమారు మూడు వేల రూపాయలు తగ్గిపోయాయి. ప్రస్తుతం నాణ్యమైన పిక్కల దిగుబడి వస్తున్నదని, ధర పెంచకపోగా తగ్గించడం ఏమిటని వ్యాపారులను అడిగితే.. పెద్ద మార్కెట్‌లలోనే ధర తగ్గిపోయిందని, రానున్న రోజుల్లో మరింత తగ్గవచ్చని అంటున్నారని రైతులు వాపోయారు




# అదనపు కోర్టులతో సత్వర న్యాయం

**క్రైం కౌంటర్ న్యూస్ మే 04:** కేసులకు సత్వర పరిష్కారం చూపి, కక్షిదారులకు త్వరగా న్యాయం చేయడం కోసమే అదనపు కోర్టులు మంజూరు చేసినట్టు హైకోర్టు న్యాయమూర్తి, విశాఖ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారీ అన్నారు. ఆదివారం నర్సీపట్నంలో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు, రెండవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులను హైకోర్టు న్యాయమూర్తి రవి చీమలపాటితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జస్టిస్ రవినాథ్ తిల్హారీ మాట్లాడుతూ, అదనపు కోర్టులతో కేసులు త్వరగతి పరిష్కారం జరిగి సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. జూనియర్ న్యాయవాదులు వృత్తిపట్ల అంకిత భావంతో పని చేయాలని, సీనియర్లను గౌరవించాలని సూచించారు. జస్టిస్ రవి చీమలపాటి మాట్లాడుతూ, తల్లిదండ్రుల తర్వాత విద్య నేర్పిన గురువుని గౌరవించాలని అన్నారు. న్యాయవాద వృత్తిలో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవడం చాలా సులభమని అన్నారు. విధి నిర్వహణను దైవంగా భావించి పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా రూ.3.09 కోట్లతో నిర్మించనున్న అదనపు కోర్టు భవన నిర్మాణ పనులకు జిల్లా ప్రధాన న్యాయూర్తి చిన్నంశెట్టి రాజు భూమి పూజ చేశారు. అంతకుముందు ఇక్కడకు వచ్చి హైకోర్టు న్యాయమూర్తులకు జిల్లా ప్రధాన న్యాయూర్తి చిన్నంశెట్టి రాజు, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) పి.షియాజ్ ఖాన్, బార్ సోసియేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులను జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్, అదనపు ఎస్పీ ఎల్.మోహన్‌రావు, నర్సీపట్నం ఇన్‌చార్జ్ డీఎస్పీ ఇ.శ్రీనివాసులు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మెట్టా ప్రభాకరరావు, కార్యదర్శి అనిమిరెడ్డి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీవీకే గెలుపు వాళ్లందరికి ఓ హెచ్చరిక: విజయసాయిరెడ్డి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ 100కు పైగా నియోజకవర్గాల్లో ఆధిక్యంలో దూసుకుపోతోంది. ఈ నేపథ్యంలో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పందిస్తూ.. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రజలు కొత్త పార్టీలను ఆదరిస్తున్నారని, పాత పార్టీలు ఎన్నికలను భారంగా భావిస్తుంటే, కొత్త పార్టీలు నూతన ఉత్సాహంతో బరిలోకి దిగుతున్నాయని పేర్కొన్నారు. లెగసీ అని చెప్పుకునే పాత పార్టీలకు ఇది ఒక హెచ్చరికా అంటూ తెలిపారు.

# అమరావతిలో అంతర్జాతీయ స్థాయి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ రెడీ

**ఐదెకరాల్లో 5 భవనాల నిర్మాణం పూర్తి**

**రూ.252 కోట్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి ప్రాజెక్టు**

**2017లో చంద్రబాబు చేతుల మీదుగా పనులు ప్రారంభం**

**అధికారంలోకి రాగానే నిర్మాణం ఆపేసిన వైసీపీ ప్రభుత్వం**

**2024లో కూటమి రాకతో పనులు వేగం.. నిర్మాణాలు పూర్తి**

**త్వరలోనే అత్యాధునిక పరికరాలూ అందుబాటులోకి**

**ఈ నెలాఖరులో సీఎం చేతుల మీదుగా ప్రారంభం**



నేర పరిశోధనలో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లు కీలక పాత్ర పోషిస్తాయి. నేరం జరిగిన ప్రదేశం నుంచి చిన్న ఆధారాలను సైతం శాస్త్రీయంగా విశ్లేషించి నిందితులను త్వరగా గుర్తించేందుకు, కోర్టుల్లో నేరం నిరూపించేందుకు సహాయపడతాయి. ప్రత్యక్ష సాక్షులు లేని కేసుల్లో.. ఈ ఫోరెన్సిక్ నివేదికలే నిజమైన నేరస్థుడిని పట్టుకోవడానికి ఉపయోగపడతాయి.

ఇంతటి ప్రాధాన్యం కలిగిన అధునాతన ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్.. రాష్ట్ర రాజధాని అమరావతిలో సిద్ధమైంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధులతో తుళ్లూరులోని ఎన్–14, ఈ–5 జంక్షన్‌లో ఐదెకరాల స్థలంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్మించిన ఐదు భవనాల సముదాయం పూర్తయింది. ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి చంద్రబాబు దీన్ని ప్రారంభించనున్నారు. ఎఫ్ఎస్ఎల్ ఇచ్చే కచ్చితమైన నివేదికలు నేరస్తులకు శిక్ష పడేలా చేస్తాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు. సీఆర్‌డీఏ భవనం తర్వాత రాజధానిలో ప్రారంభంకానున్న భవన సముదాయం ఇదేనని తెలిపారు. దేశంలోని ఎనిమిది అత్యాధునిక ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ల్లో ఇదొకటని పేర్కొన్నారు.

త్వరితగతిన విచారణ...: ఒకప్పుడు నేరాలు జరిగితే.. ఘటనా స్థలంలో నిపుణులు సేకరించే వేలి ముద్రలు, తల వెంట్రుకలు, రక్తం.. వంటివి కేసు పరిష్కారంలో కీలక పాత్ర పోషించేవి. వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి తే ఆరు నెలలకో, ఏడాదికో నివేదిక వచ్చేది. ఈ ప్రక్రియలో జాప్యం వల్ల కేసులు ఎక్కువగా నిలబడేవి కావు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా నేరస్థులు కూడా పాత పద్ధతులు, దర్యాప్తు విధానాలను పసిగట్టి జాగ్రత్త పడుతున్నారు. ఆనవాళు దొరక్కుండా నేరాలు చేసి తప్పించుకొంటున్నారు. అటువంటి వారి ఆట కట్టించేందుకు దర్యా ప్తు సంస్థలు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటిస్తున్నాయి. దీనికోసం కోట్లాది రూపాయల విలువైన సైబర్ ఫోరెన్సిక్, డిజిటల్ ఫోరెన్సిక్, కెమి స్ట్రీ, బయాలజీ వంటి ల్యాబ్‌లు ఏర్పాటు చేసుకుని నేరగాళ్లను కచ్చితంగా గుర్తిస్తున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేస్తున్న పోలీసుశాఖ అమరావతిలో అంతర్జాతీయ స్థాయి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ నిర్మాణాన్ని పూర్తి చేసింది. మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా ప్రాంతీయ ల్యాబ్‌లు నెలకొకటి చొప్పున ప్రారంభిస్తూ దర్యాప్తు వ్యస్థను బలోపేతం చేసుకుంటోంది.

2017లోనే నిర్మాణాలు ప్రారంభం..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ నేరం జరిగినా ఘటనా స్థలంలో సేకరించే ఆధారాలను భద్రపరిచి హైదరాబాద్ ఎఫ్ఎస్ఎల్‌కు పంపేవారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబ్ లేకుండా పోయింది. దీంతో 2017లో కేంద్రంతో మాట్లాడిన సీఎం చంద్రబాబు రాష్ట్రానికి అధునాతన ఎఫ్ఎస్ఎల్ నిర్మాణానికి అనుమతి తీసుకొచ్చారు. రూ.253 కోట్ల అంచనాతో రాజధానిలోని తుళ్లూరు ప్రాంతంలో దీని నిర్మాణానికి 2017 డిసెంబరు 28న భూమిపూజ చేశారు. మొదటి శ్లాబు వేసేలోపు ఏపీలో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైంది. అంతే.. మొత్తం నిర్మాణం ఆగిపోయింది. 2024లో మళ్లీ చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రావడంతో ఐదెకరాల విస్తీర్ణంలో 5 బ్లాకులుగా చేపట్టిన నిర్మాణం పూర్తయింది. ఈ ల్యాబ్‌లో ఏర్పాటు చేసే అధునాతన పరికరాలు ఇరాన్–అమెరికా యుద్ధం వల్ల షిప్పులో ఆగిపోయాయని అధికారులు చెబుతున్నారు. త్వరలోనే వాటిని భవనాల్లో ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రారంభం చేయించాలన్న ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

ఐదెకరాల్లో.. ఐదు భవనాలు...

ఐదెకరాల్లో చేపట్టిన ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రధాన భవనంలో పరిపాలన మొత్తం ఏర్పాటు చేసి.. మిగతా నాలుగింటిలో ఫిజిక్స్ ల్యాబ్, కెమిస్ట్రీ ల్యాబ్, బయాలజీ ల్యాబ్, బాలిస్టిక్ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నారు. భవన సముదాయం దాదాపు పూర్తికాగా ప్రస్తుతం ప్రహరీ నిర్మాణం జరుగుతోంది. మరోవైపు వీటిలో అవసరమైన పరికరాలను రూ.41 కోట్ల ఖర్చుతో పోలీసు శాఖ తెప్పిస్తోంది. రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి నేరం జరిగినా నిమిషాల్లోనే క్రైమ్ స్పాట్‌కు వెళ్లేలా పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన మొబైల్ ఎఫ్ఎస్ఎల్ వాహనాలు సేకరించే ఆధారాలను 48 గంటల్లోనే నిర్ధారించి దర్యాప్తు అధికారికి తెలియజేస్తామని ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ పీహెచ్‌డీ రామకృష్ణ తెలిపారు. డీఎన్ఏ, నార్కోటిక్స్, సైబర్, బయోమెట్రిక్, బాలిస్టిక్ లాంటి పరీక్షలతో పాటు ఫోరెన్సిక్ అకౌంటింగ్‌కు సంబంధించిన ఎక్సలెన్స్, గత నేరాల నమూనాలతో సరిపోల్చగల డేటాబేస్ యాక్సిక్ కూడా ఉంటుందన్నారు.

నేరస్తులు తప్పించుకోలేరు: డీజీపీ రాష్ట్రంలో నేరం చేసిన వ్యక్తి తప్పించుకోలేడని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా అన్నారు. 'రాష్ట్రంలో నేరం చేసిన వ్యక్తి ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోకూడదని సీఎం చంద్రబాబు పదే పదే మాకు చెబుతున్నారు. అందుకే ఏపీలో ఎఫ్ఎస్ఎల్‌ను బలోపేతం చేస్తున్నాం. కర్నూలు, గుంటూరు, విశాఖపట్నంలోని ప్రాంతీయ ఎఫ్ఎస్ఎల్‌లకు తోడు అనంతపురం, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరంలోనూ ఏర్పాటు చేశాం. గత నెలలో తిరుపతిలో ప్రారంభించాం.. ఈ నెలలో రాజమహేంద్రవరంలో ప్రారంభం కాబోతోంది.. అమరావతిలో అంతర్జాతీయ స్థాయి సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌ను కూడా సీఎం చంద్రబాబుతో ప్రారంభం చేయిస్తాం' అని చెప్పారు. ఫోరెన్సిక్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు పూర్తి సహకారం అందించిన సీఎం చద్రాబాబుకు పోలీసుశాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. సిబ్బంది కొరత గురించి చెప్పగానే ఎనిమిది మంది ఏడీలు, 45 మంది సైంటిఫిక్ ఆఫీసర్లు, సైంటిఫిక్ నాలెడ్జ్ ఉన్న మరో 156 మంది హోంగార్డుల నియామకానికి సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని డీజీపీ వివరించారు.

# జిల్లాలోని తొమ్మిది పీహెచ్‌సీలు, 66 యూపీహెచ్‌సీల్లో అమలుకు రంగం సిద్ధం

**మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయం**

**రోగి పూర్తి ఆరోగ్య సమాచారం డిజటలైజేషన్**

**అభా ఐడీ ద్వారా ఎక్కడైనా తెలుసుకునే వీలు**

**రాష్ట్ర ప్రభుత్వం, టాటా డిజిటల్ నెర్వ్‌సెంటర్ (డింక్) సంయుక్త నిర్వహణ**

**క్రైం కౌంటర్ న్యూస్ మే 04:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన, అత్యాధునిక వైద్య సేవలను అందించడంతోపాటు వ్యాధి వివరాలను డిజిట లైజ్ చేసే సరికొత్త కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం, టాటా సంస్థ సంయుక్తంగా టాటా డిజిటల్ నెర్వ్ సెంటర్ (డింక్) ద్వారా ఈ సేవలను అందించే సంజీవని ప్రొగ్రామ్‌ను అమలుచేయనుంది. తొలుత సీఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవ ర్గమైన కుప్పంలో దీనిని అమలుచేయగా, మంచి ఫలితాలు వచ్చాయి. దీంతో జూన్ నుంచి రాష్ట్రమంతటా అమల్లో భాగంగా జిల్లాలోని తొమ్మిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 66 అర్బన్ హెల్త్ సెంటర్స్‌ను ఎంపిక చేశారు. మెరుగైన సేవలందించేందుకు డీపీఎంవో, డీపీవో, ముగ్గురు మెడికల్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చినట్టు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. ఆరోగ్య కేంద్రానికి రోగి వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు వైద్య సేవలకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని ఈ ప్రొగ్రామ్‌లో భాగంగా డిజిటలైజ్ చేస్తారు. ఇందు కోసం ప్రతి కేంద్రంలో పేషెంట్ కేర్ కో–ఆర్డినేటర్ (పీసీసీ) ను నియమించనున్నారు. ఇప్పటికే విలేజ్ హెల్త్ క్లినిక్‌ల్లో పనిచేస్తున్న మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లను పీసీసీలుగా నియమించనున్నారు. అర్బన్ హెల్త్ సెంటర్స్‌లో స్టాఫ్ నర్సుల్లో ఒకరిని పీసీసీలుగా నియమిస్తారు. నియోజక వర్గస్థాయిలో ఆయా కేంద్రాలను పర్యవేక్షించేందుకు అనుగుణంగా పేషెంట్ కేర్ మేనేజర్‌ను నియమించ నున్నారు. వీరు ఆయా ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగి వివరాలను ఆన్‌లైన్ చేయడం, ఇంటికి వెళ్లిన తరువాత ఫాలోఅప్ బాధ్యతను తీసుకుంటారు. ఆస్పత్రికి వచ్చిన రోగికి అభా ఐడీ క్రియేట్ చేయడం, వివరాలను హెల్త్ ఎక్స్ సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయడం, రోగి సమస్యను బట్టి క్లినికల్, నాన్ క్లినికల్‌గా వర్గీకరించి వైద్య సేవలు అందిం చడం, ఆస్పత్రిలో వైద్యుడు అందుబాటులో లేకుంటే వర్చువల్‌గా రాష్ట్రస్థాయిలో ఉన్న డింక్ సెంటర్ వైద్యుడితో మాట్లాడించడం, ఆరోగ్య శిబిరాలు, అపాయింట్‌మెంట్ వివరాలను రోగులకు అందిస్తారు.

డిజిటల్ విధానంలో సేవలు..

నూతన విధానంలో కాగిత రహితంగా సేవలుంటాయి. ఆన్‌లైన్‌లో రోగి వివరాలను నమోదు చేయడం వల్ల ఎక్కడికి వెళ్లినా అభా ఐడీ ఎంటర్ చేయగానే రోగికి సంబంధించిన పూర్తి సమాచారం లభిస్తుంది. మెడికల్ ఆఫీసర్ వద్దకు వెళ్లిన తరువాత ఆ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. అనంతరం అవసరమైతే పరీక్షలు చేయించి ఫలితాలను సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేస్తారు. డాక్టర్ సూచించిన మందులను అందించిన తరువాత ఆ వివరాలను డిజిటలైజ్ చేస్తారు. రోగి ఆస్పత్రి నుంచి వెళ్లే ముందు మరోసారి పీసీసీని కలిస్తే డాక్యుమెంట్లును స్కాన్‌చేసి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. రిఫరల్ ఉంటే వివరాలను రోగికి చెబుతారు.

వచ్చే నెల నుంచి అమలు

సంజీవని ప్రొగ్రామ్‌ను వచ్చే నెల నుంచి అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఆస్పత్రికి వచ్చినప్పటి నుంచి వెళే వరకు రోగులకు సహకరించేందుకు కో–ఆర్డినేటర్లు ఉంటారు. ప్రతి సమాచారాన్ని పీసీసీ కో–ఆర్డినేటర్లు డిజిటలైజ్ చేస్తారు. దీనివల్ల భవిష్యత్తులో రోగి ఎక్కడకు వెళ్లినా గత ఆరోగ్య సమాచారం తెలుస్తుంది. అభా ఐడీ ఎంటర్ చేయగానే వివరాలు డిస్‌ప్లే అవుతాయి. ఇది మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు దోహదపడుతుంది.

సప్లిమెంటరీకి ప్రత్యేక తరగతులు

జిల్లాలో పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థుల్లో 3,034 మంది పరీక్ష తప్పారు. మొత్తం 28,928 మంది పరీక్షలకు హాజరుకాగా 25,894 మంది (89.51శాతం) ఉత్తీర్ణులయ్యారు. విచిత్రంగా ప్రథమభాషలో అత్యధికంగా 1,844 మంది పరీక్ష తప్పారు. సెకండ్ లాంగ్వేజ్‌లో కేవలం 30 మందే ఫెయిలయ్యారు. సైన్స్‌లో 1,671 మంది, గణితంలో 943 మంది, సోషల్ స్టడీస్‌లో 935 మంది, థర్డ్ లాంగ్వేజ్‌లో 943 మంది పరీక్ష తప్పారు. ఈ విద్యార్థులకు ఈనెల నాలుగోతేదీ నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నారు. ఫెయిలైన విద్యార్థులకు ఈనెల 25 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి.

విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయడానికి ప్రతి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు తరగతులు బోధించాలని విద్యాశాఖ ఆదేశించింది. తక్కువ మంది విద్యార్థులున్న చోట రెండు పాఠశాలలకు కలిపి ఒకచోట తరగతులు నిర్వహించనున్నారు. ఎక్కువమంది విద్యార్థులు పరీక్ష తప్పిన చంద్రంపాలెం, తోటగరువు, గాజువాక తదితర పాఠశాలల్లోనే తరగతులు జరుగుతాయి. వీరికి రెసిడెన్షియల్‌గా తరగతులు నిర్వహించాలని భావించినా, గ్యాస్ సిలిండర్ల కొరత అడ్డంకిగా మారింది. అంతేకాక ఆయా పాఠశాలల్లో టీచర్లంతా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. వారికి వేసవిలో జీతాలు ఇవ్వరు. దీంతో విధులు దూరంగా ఉంటారు. ఈ నేపథ్యంలో ఉన్నత పాఠశాలల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

మాతృభాషలోనే డింకీ జిల్లాలో మాతృభాష తెలుగును ఎక్కువమంది తీసుకుంటారు. కొంతమంది మాత్రమే హిందీ/ఒరియా/ఉర్దూ భాషలో చదువుతారు. జిల్లాలో ప్రథమభాష పరీక్ష తప్పిన విద్యార్థులు ఎక్కువమంది తెలుగు మాట్లాడేవారే. వీరంతా పరీక్ష తప్పడానికి పలు కారణాలున్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఈ సారి ప్రశ్నపత్రంలో బిట్‌పేపరు లేదు. దానికి బదులు ఒక మార్కుకు వాక్య రూపంలో జవాబులు రాయాల్సి వచ్చింది. బిట్‌పేపరు అయితే ఆప్షన్స్ నాలుగింటిలో ఏదో ఒకటి ఎంపికచేసినా కొందరు ఉత్తీర్ణులయ్యేవారని గుర్తుచేస్తున్నారు. వాక్య రూపంలో జవాబులు రాయలేకపోవడంతో తప్పారని చెబుతున్నారు. చాలా పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం అమలుచేసినా ఇంగ్లీష్‌పై పట్టు రావడం లేదు. సరికదా మాతృభాషపైనా అవగాహన కొరవడిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.


# సినిమా



## తీసేశారు.. చాలా బాధ అనిపించింది

ప్రముఖ నటుడు జగపతిబాబు తెలుగు చిత్ర పరిశ్రమలో తన సుదీర్ఘ ప్రయాణం, ఎదురైన అనుభవాలు, ఇతర భాషల సినీ రంగాలలో లభించే గౌరవం గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం తెలుగు, తమిళం, కన్నడ, హిందీ వంటి అన్ని భారతీయ భాషల్లో సినిమాలు చేస్తున్న జగపతిబాబు, తెలుగు పరిశ్రమలో తనకు లభిస్తున్న గౌరవం, పారితోషికం విషయంలో అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇతర భాషల పరిశ్రమల్లో తన పట్ల ఎక్కువ గౌరవంగా వ్యవహరిస్తారని, తెలుగులో మాత్రం “గర్కి ముర్గి దాల్ బరాబర్” (ఎక్కువ తేడా ఉండదు) అన్నట్లుగా చూస్తారని ఆయన అన్నారు. తన కెరీర్‌లో కష్టపడి నిర్ణయాలు తీసుకుని ఒక ఫేజ్‌కి చేరుకున్న తర్వాత కూడా తనను తేలికగా తీసుకోవడం సరైంది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. పారితోషికం కంటే గౌరవానికే తాను ఎక్కువ ప్రాధాన్యతనిస్తానని జగపతిబాబు స్పష్టం చేశారు. ఎవరు తనకు గౌరవం ఇస్తారో వారితోనే పనిచేస్తానని, అది చిన్న సినిమా అయినా, రెమ్యూనరేషన్ లేకపోయినా, భారీ రెమ్యూనరేషన్ అయినా పర్వాలేదని తెలిపారు.

గతంలో దాసరి నారాయణరావు, కృష్ణంరాజు వంటి మహానుభావులు అనుసరించినట్లుగానే, తన సొంత ఖర్చులు కారు పెట్రోల్, మినరల్ వాటర్, సహాయకుల ఖర్చులు నిర్మాతలపై భారం వేయకుండా తానే చూసుకునే విధానాన్ని తాను దశాబ్దాలుగా పాటిస్తున్నానని జగపతిబాబు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఒక ప్రముఖ నిర్మాత సి. కళ్యాణ్ సైతం తన ఇంటర్వ్యూలో ప్రస్తావించారని తెలిపారు. రాజమండ్రిలో షూటింగ్ కోసం వెళ్లినప్పుడు, తన ఫ్యామిలీతో కలిసి వచ్చినందుకు గాను తన వసతి, ప్రయాణ ఖర్చులను నిర్మాతకు స్వయంగా అందజేయడం ఆ నిర్మాతను ఆశ్చర్యపరిచిందని జగపతిబాబు వివరించారు. అలాంటి చిన్న విషయాలు నిర్మాతకు ఎంతో సంతోషాన్నిస్తాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, ఒకసారి విదేశీ షూటింగ్ వాయిదా పడినప్పుడు, రద్దు చేసుకున్న టికెట్ల వల్ల సుమారు 15 లక్షల రూపాయలు నష్టపోగా, వాటిని నిర్మాతను అడగకుండా స్వయంగా భరించానని జగపతిబాబు చెప్పారు. సినిమా విజయం ముఖ్యం కాబట్టి, అలాంటి చిన్న ఖర్చులను తాను పట్టించుకోనని ఆయన అన్నారు.గతంలో ఒక షూటింగ్ నిమిత్తం మాచర్ల తిరునాళ్ళకు హాజరైనప్పుడు, ప్రయాణ ఖర్చులు ఇచ్చినా తీసుకోకుండా కేవలం అభిమానులను కలవడం ద్వారానే సంతోషం పొందానని ఆయన జ్ఞాపకం చేసుకున్నారు. డబ్బు కన్నా సంబంధాలకు విలువ ఇచ్చే వ్యక్తిత్వం తనదని అప్పటి నుంచే ఉందని నొక్కి చెప్పారు. విలన్ పాత్రలకు మారిన తర్వాత పారితోషికం విషయంలో హీరోగా ఉన్నప్పుడు కంటే ఎక్కువ సంపాదిస్తున్నానని జగపతిబాబు తెలిపారు. హీరోగా కంటిన్యూస్ షెడ్యూల్స్ ఉండగా, విలన్ గా పర్ డే ప్రాతిపదికన పనిచేయడం వల్ల కొంత వ్యయప్రయాసలు ఉన్నా, మొత్తంగా ఎక్కువ ఆర్జిస్తున్నానని ఆయన వివరించారు. అయితే, పెద్ద బడ్జెట్ సినిమాల్లో తాను 3-4శాతం వాటా అడిగితే ఇవ్వడానికి వెనుకాడతారని, అది తనకు బాధ కలిగిస్తుందని తెలిపారు. ఇతరులు 10-20శాతం అడిగినా ఇస్తారని, తనను మాత్రం తక్కువకు వస్తాడని భావిస్తారని ఆయన వాపోయారు. ఏ కారణం లేకుండా ఒక సినిమా నుంచి తొలగించి, కనీసం సమాచారం కూడా ఇవ్వకపోవడం తనను ఎంతో బాధించిందని జగపతిబాబు తెలిపారు. ఇలాంటి అనుభవం మూడు, నాలుగు సార్లు జరిగిందని పేర్కొన్నారు. ప్రొడ్యూసర్‌గానీ, డైరెక్టర్‌గానీ వచ్చి “పరిస్థితి ఇది” అని చెప్పి ఉంటే, తానూ ఏదో ఒక సానుకూల కారణం చెప్పి వైదొలిగి ఉండేవాడినని, కానీ తన మేనేజర్‌కు ఫోన్ చేసి తొలగించామని చెప్పడం సరైన పద్ధతి కాదని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.



# లాభాలు తెలిస్తే అవాక్కవ్వాల్సిందే

జామకాయ, జామ ఆకులు అనేక శతాబ్దాలుగా సంప్రదాయ వైద్యంలో కీలకమైనవిగా పరిగణిస్తాయి.. వీటిలోని పోషకాలు.. ఆరోగ్యవంతంగా ఉండటంలో సహాయపడతాయి.. పేదవాడి ఆపిల్గా ప్రసిద్ధి చెందిన జామ.. మెక్సికో, మధ్య, దక్షిణ అమెరికా నుండి ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. ఎండ వాతావరణంలో కూడా ఏడాది పొడవునా కాసే ఈ పండ్లు, ఆకులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. జామపండులో నారింజ పండులో ఉండే విటమిన్-సి నిల్వల కంటే నాలుగు రెట్లు అధికంగా ఉంటుందని చెబుతారు. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.జామకాయ గింజల్లో ఒమేగా-3, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు, పీచుపదార్థాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మినరల్స్, పొటాషియం, మెగ్నీషియం, కెరోటినాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, యాంటీఆక్సిడెంట్లు కూడా జామపండులో అధికంగా ఉంటాయి. జామపండు తినడం వల్ల జలుబు వస్తుందనే అపోహ ఉన్నప్పటికీ, దోరగా పండిన పండ్లు లేదా జలుబు చేసినప్పుడు గట్టి జామకాయ తినడం వల్ల జలుబు తగ్గుతుందని చెబుతారు.



జామ ఆకుల ఆరోగ్య ప్రయోజనాలు:

జామ ఆకులు కూడా జామపండు వలె అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. జామ ఆకులతో తయారు చేసిన టీ అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుంది:

మధుమేహం నియంత్రణ: జామ ఆకుల రసం తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. భోజనం తర్వాత జామ ఆకుల టీ తీసుకోవడం డయాబెటిస్ ఉన్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది.

గుండె ఆరోగ్యం: జామ ఆకుల్లోని యాంటీఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఇవి గుండెలో ఏర్పడే బ్లాక్‌లను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. శరీరంలోని వ్యర్థాలను తగ్గించి, అధిక రక్తపోటు నుండి రక్షిస్తాయి.

జీర్ణక్రియ మెరుగుదల: జామ ఆకుల టీ మలబద్ధకం, డయేరియా, అన్నం అరగకపోవడం, వాంతులు, విరోచనాలు వంటి జీర్ణ సమస్యలకు ఉపశమనం కలిగిస్తుంది. జామకాయలో తక్కువ కేలరీలు ఉండి, ఆకలిని తీర్చి, ఎక్కువ సేపు ఆకలి వేయకుండా చేస్తుంది.

బరువు తగ్గడం: జామ ఆకుల టీ త్వరగా ఆకలి వేయకుండా చేసి, అనవసరమైన ఆహారాన్ని తినకుండా నియంత్రిస్తుంది. తద్వారా బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

క్యాన్సర్ నివారణ: జామపండు, జామ ఆకుల్లో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయని చెబుతారు. ఇవి క్యాన్సర్ కణాల సంఖ్య పెరగకుండా నిరోధిస్తాయి. కొన్ని పరిశోధనల ప్రకారం, జామ ఆకుల రసం క్యాన్సర్‌పై మందుల కంటే నాలుగు రెట్లు అధిక ప్రభావం చూపుతుంది.

చర్మ ఆరోగ్యం: జామ ఆకులు చర్మానికి అనేక ప్రయోజనాలను కలిగిస్తాయి. మొటిమలు, మచ్చలు, కణుతులు, ముడతలను తగ్గించి చర్మాన్ని తేటగా, మెరుస్తూ ఉంచుతాయి. జామ ఆకుల పేస్ట్‌ను ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మ రంధ్రాల్లోని ధూళి తొలగిపోయి చర్మం శుభ్రపడుతుంది. పొటాషియం, ఫోలిక్ యాసిడ్, ఐసోఫ్లేవనాయిడ్స్, గాలిక్ యాసిడ్, ఆస్కోర్బిక్ యాసిడ్, కెరోటినాయిడ్స్ వంటివి చర్మాన్ని ఇన్ఫెక్షన్ల నుండి కాపాడతాయి.

నోటి ఆరోగ్యం: జామ ఆకులను నమలడం లేదా టీ పుక్కిలించడం నోటి అల్సర్లు, నోటి దుర్వాసన, చిగుళ్ల ఇన్ఫెక్షన్‌లు, పంటి నొప్పి, పిప్పి పంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.

ఇతర ప్రయోజనాలు: మహిళల్లో పీరియడ్స్ సమయంలో వచ్చే పొత్తి కడుపు నొప్పిని తగ్గించడానికి జామ ఆకుల టీ సహాయపడుతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యలకు కూడా ఇవి మేలు చేస్తాయి.

జామ ఆకుల టీ తయారీ:

నాలుగు జామ ఆకులను శుభ్రంగా కడిగి, పది నిమిషాల పాటు నీటిలో ఉడికించి, ఆ నీటిని తాగాలి. ఇది తాగడానికి అంత రుచిగా లేకపోయినా, ఆరోగ్యానికి చాలా మంచిది.

జామ ఆకుల ఫేస్ ప్యాక్ తయారీ:

కొన్ని జామ ఆకులను శుభ్రంగా కడిగి, దంచి లేదా మిక్సీ పట్టి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేసి ఒక గంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే చర్మం మెరుస్తుంది. ప్రతి రెండు రోజులకు ఒకసారి ఇలా చేయడం వల్ల మంచి ఫలితాలు కనిపిస్తాయి.

ఇలా జామకాయ, జామ ఆకులను రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు..

గమనిక: ఈ వార్తా కథనం కేవలం అవగాహన కోసం మాత్రమే.. ఏమైనా సమస్యలున్నా.. సందేహాలున్నా నేరుగా వైద్య నిపుణులను సంప్రదించండి..

# పూర్వీకుల టిఫిన్ ఇదే.. ఎండాకాలంలో జబర్దస్త్ ఫుడ్.



ఖాళీ కడుపుతో 15 రోజుల పాటు సోంపు నీళ్లు తాగితే ఏమవుతుందో తెలుసా..?

నేటి కాలంలో ఉరుకుల పరుగుల జీవితం, పని ఒత్తిడి వల్ల చాలా మంది ఇంటి భోజనానికి దూరమై బయటి ఆహారానికి బానిసలవుతున్నారు. చాలా మంది అదే బాటలో నడిచి తీవ్ర అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకున్నాను. రోజువారీ గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం నా జీవితంలో భాగమైపోయాయి. అయితే వీటన్నింటికీ వంటింట్లోనే ఒక అద్భుత పరిష్కారం దొరుకుతుంది. కేవలం 15 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన సోంపు నీళ్లు తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయి. వాటిని చూస్తే ఎవరైన ఆశ్చర్యపోతారు.జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలు

బయటి ఆహారం తినడం వల్ల మొదట్లో రుచిగా అనిపించినా, క్రమంగా శరీరం కొన్ని సంకేతాలు ఇస్తుంది.

జీర్ణ వ్యవస్థ అస్తవ్యస్తం: తిన్న ఆహారం అరగకపోవడం, ఎప్పుడూ కడుపు నిండుగా, అసౌకర్యంగా అనిపించడం.

అలసట -- నీరసం: రక్తంలో టాక్సిన్స్ పెరిగిపోవడం వల్ల చిన్న పనికే తీవ్రమైన అలసట రావడం, ఉదయం నిద్రలేవగానే ఉత్సాహం లేకపోవడం వంటివి జరుగుతాయి.

అధిక బరువు ఆందోళన: నూనె పదార్థాల వల్ల పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయి, బరువు విపరీతంగా పెరిగే అవకాశాలు ఉన్నాయి.

చర్మంపై ప్రభావం: ముఖంపై మొటిమలు రావడం, చర్మం కాంతిని కోల్పోయి నిర్జీవంగా తయారవ్వడం మానసికంగా కృంగదీస్తాయి.

అద్భుతమైన 15 రోజుల ప్రయాణం.. సోంపు నీటి మ్యాజిక్

జీర్ణక్రియలో సరికొత్త మార్పు

సోంపు గింజల్లో ఉండే సహజ సిద్ధమైన నూనెలు జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తాయి. నేను సోంపు నీళ్లు తాగడం మొదలుపెట్టిన 3-4 రోజుల్లోనే మలబద్ధకం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. ఇది కడుపులోని మంటను తగ్గించి, ఎసిడిటీ రాకుండా అడ్డుకుంటుంది. దీంతో కడుపు చాలా తేలికగా, హాయిగా ఉంటుంది.

సహజ సిద్ధమైన బరువు తగ్గింపు

బరువు తగ్గాలనుకునే వారికి సోంపు నీరు ఒక వరప్రసాదం. ఇది శరీరంలోని మెటబాలిజం రేటును పెంచుతుంది. నేను గమనించిన విషయం ఏంటంటే, సోంపు నీరు తాగడం వల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీనివల్ల అనవసరమైన స్నాక్స్ తినాలనే కోరిక తగ్గుతుంది. శరీరంలోని అదనపు కొవ్వు కరిగి, బరువు తగ్గడంలో ఇది నాకు కీలక పాత్ర పోషిస్తుంది.

డిటాక్స్ డ్రింక్‌గా సోంపు నీరు

సోంపు నీరు ఒక అద్భుతమైన డిటాక్స్ డ్రింక్‌లా పనిచేస్తుంది. ఇది మూత్ర విసర్జనను క్రమబద్ధం చేసి, రక్తంలోని మలినాలను, శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపిస్తుంది. దీనివల్ల నాలో ఉన్న పాత నీరసం పోయి, రోజంతా ఎంతో యాక్టివ్‌గా ఉండగలుగుతున్నాను.

చర్మ సౌందర్యం మెరుగుపడింది

సోంపులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్-సి చర్మానికి మంచి పోషణను అందిస్తాయి. నేను 15 రోజుల తర్వాత అద్దంలో చూసుకున్నప్పుడు నా చర్మంలో ఒక రకమైన మెరుపు కనిపించింది. రక్తం శుద్ధి అవ్వడం వల్ల మొటిమల సమస్య కూడా తగ్గుతుంది.

సోంపు నీళ్లు ఎలా తయారు చేసుకోవాలి?

ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ సోంపు గింజలను రాత్రంతా నానబెట్టండి.

మరుసటి రోజు ఉదయం ఆ నీటిని మరిగించి లేదా అలాగే వడకట్టుకుని ఖాళీ కడుపుతో సేవించండి.

ఆరోగ్యమే మహాభాగ్యం అనేది కేవలం సామెత కాదు, అది ఒక వాస్తవం. బయటి ఆహారం వల్ల మనం కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి పొందడానికి ఇటువంటి చిన్న చిన్న ఇంటి చిట్కాలు ఎంతో మేలు చేస్తాయి. 15 రోజుల క్రితం నేను తీసుకున్న ఆ ఒక్క నిర్ణయం, ఈరోజు నన్ను ఎంతో ఉత్సాహంగా ఉంచింది. మీరు కూడా ఇలాంటి సమస్యలతో బాధపడుతుంటే, ఈరోజే మీ సోంపు నీటి ప్రయాణాన్ని ప్రారంభించండి.

# కూల్‌డ్రింక్‌తో చిప్స్ కలిపి తినే అలవాటు మీకూ ఉందా?

వేసవిలో ఉష్ణోగ్రతను తట్టుకోవడానికి చల్లని పానీయాల వైపు ఎక్కువగా ఆకర్షితులవుంటాం. మార్కెట్లో రకరకాల చల్లని పానీయాలు అందుబాటులో ఉంటాయి. కూల్ డ్రింక్స్ తాగుతూ చిప్స్ తినడం కొంతమందికి మహా ఇష్టం. ఇది కొందరికి సర్వసాధారణమైన అలవాటు. కానీ ఆరోగ్య నిపుణుల ప్రకారం ఈ ఆహార కలయిక అంత మంచిది కాదు. ఇది శరీరానికి హానికరమని నిపుణులు అంటున్నారు. మీకు కూడా ఈ అలవాటు ఉంటే చల్లని పానీయాలతో చిప్స్ తినడం వెంటనే మానుకోండి. దీనివల్ల ఎలాంటి సమస్యలు వస్తాయో ఇక్కడ తెలుసుకుందాం..చల్లని పానీయంతో చిప్స్ ఎందుకు తినకూడదు?

చల్లని పానీయాలలో చక్కెర అధికంగా ఉంటుంది. కొన్నింటిలో కెఫీన్ కూడా ఉంటుంది. ఇది తాత్కాలికంగా శరీర దాహాన్ని తీర్చినప్పటికీ, వాస్తవానికి శరీరాన్ని నిర్జలీకరణానికి గురి చేస్తుంది. వేసవిలో శరీరానికి అవసరమైన నీటి కొరత బలహీనత, తల తిరగడం, శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో సమస్యలకు కారణమవుతుంది.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.